


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 326, పేజీలు - 08

మంగళవారం, మార్చి 12, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ

### - మణుగూర్ ప్రజాదీవెన సభలో రేవంత్ రెడ్డి

- బీజేపీ ఎనిమిది సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా? అని ప్రశ్న
- తాను గేట్లు తెరిస్తే బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరని వ్యాఖ్య
- మోదీ, కేడీ కలిసి ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే మేం చూస్తూ ఊరుకుంటామనుకోవద్దని హెచ్చరిక
- మాకు కూడా లోతు తెలుసు, ఎత్తు తెలుసు పెడితే ఎక్కడకు వెళుతుందో కూడా తెలుసు బిడ్డా అని వ్యాఖ్య
- బిడ్డా మాతో ఎవరూ గోక్కోవద్దు, గోక్కుంటే బాగుపడరని హెచ్చరిక
- మణుగూర్ ప్రజాదీవెన సభలో బీఆర్ఎస్ అగ్రనాయకులపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
- నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకుంటే కనీసం ఈ గాడిద కొడుకులు వారిని పలకరించారా? అని తీవ్ర వ్యాఖ్య
- హరీశ్ రావు దూలం లెక్క పెరిగాడు కానీ దూడకు ఉన్న బుద్ధి కూడా లేదని ఎద్దేవా
- కేసీఆర్ అంటే చార్లెస్ శోభరాజ్ అన్న రేవంత్ రెడ్డి

**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలంలో ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని పేదల కలల మీద కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశారని మండిపడ్డారు. అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట



మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు.

### కేసీఆర్‌కు సవాల్

భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాంమని పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. 'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ

6లో ▶

### అమల్లోకి పౌరసత్వ

## సవరణ చట్టం

### - మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో మరికొన్ని రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న వేళ నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలోనే పార్లమెంటు ఆమోదం పొందినా ఇంకా అమల్లోకి రాని పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించి తాజాగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. సోమవారం నుంచే భారత దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వస్తుందని కేంద్రం ఈ సందర్భంగా వెల్లడించింది. 2019 డిసెంబర్ 11 వ తేదీన ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంట్ ఆమోదం పొందింది. దీనికి సంబంధించి అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కూడా సంతకం చేశారు. అయితే ఈ పౌరసత్వ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిబంధనలు,

6లో ▶

## కనిపించిన నెలవంక

### - రంజాన్ దీక్షలు ప్రారంభం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సోమవారం సాయంత్రం నెలవంక దర్శనంతో ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ మేరకు ముస్లిం మత పెద్దలు ప్రకటన చేశారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి వారు ఉపవాస దీక్షలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక ప్రార్థనల కోసం మసీదులను సుందరంగా తీర్చిదిద్దారు. హైదరాబాద్ పాతబస్తీలో సందడి నెలకొంది.

6లో ▶

### జగన్ మేనిఫెస్టో

## గేమ్ ఛేంజర్?

### - 2019 నవరత్నాలకు మించి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల్లో గెలుపు సీఎం జగన్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా బరిలోకి దిగుతోంది. మరో వైపు కాంగ్రెస్ వామపక్షాలతో మరో కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ సమయం లో తాను సింగిల్ గానే పోటీ చేస్తానని జగన్ ప్రకటించారు. తాను చేసిన సంక్షేమం - సామాజిక న్యాయం మరోసారి గెలిపిస్తాయని నమ్ముతున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే అమలు చేసే హామీలో మేనిఫెస్టో ప్రకటనకు సిద్ధమయ్యారు. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

### వైసీపీ మేనిఫెస్టో

ఏపీలో మరోసారి గెలవాలంటే జగన్ సంక్షేమ ఓట్ బ్యాంక్ నే నమ్ముకుంటున్నారు. 2019 ఎన్నికల్లో గెలిపించిన నవరత్నాలను మించిన సంక్షేమానికి బాటలు వేస్తూ మేనిఫెస్టో పైన కసరత్తు చేస్తున్నారు. త్వరలో నే మేనిఫెస్టో విడుదల చేస్తామని తాజాగా అద్దంకి సిద్ధం సభలో జగన్ ప్రకటించారు.

6లో ▶

### నిషేధిత భూములకు కేరాఫ్

## కేటీఆర్ కుటుంబం

### - ధరణి కమిటీ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని నిషేధిత భూముల కేటాయింపునకు సంబంధించి ధరణి కమిటీ కీలక వ్యాఖ్యలు చేసింది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కేటీఆర్‌పై సంచలన ఆరోపణలను కమిటీ చేసింది. సోమవారం ధరణి కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు. భూ హక్కుల విషయంలో 2014 వరకు అందరికీ సమాన న్యాయం ఉండేదన్న ధరణి కమిటీ ధరణి వల్ల 2015 తరువాత రైతుల భూ హక్కులను కోల్పోయారని పేర్కొంది. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని ఆరోపించిన ఈ కమిటీ బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాల వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగినట్టు వెల్లడించింది. కోటి 35 లక్షల వ్యవసాయ భూమిని చెరసాలలో పెట్టారని ఆరోపించింది. నిషేధిత జాబితాలో ఉన్న భూమలను కేటీఆర్ కుటుంబానికి బదలాయించారంటూ కీలక ఆరోపణలను కమిటీ సభ్యులు చేశారు. గత ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకుండానే భూ రికార్డులను ప్రక్షాళన చేసిందంటూ కమిటీ పేర్కొంది. ఈ ప్రక్రియను దివాళా తీసిన ఓ కంపెనీకి అప్పగించారంటూ ఆక్షేపించిన ధరణి కమిటీ ఎక్కడా జరగని విధంగా భూ కుంభకోణం గత ప్రభుత్వ హయాంలో తెలంగాణలో జరిగిందని స్పష్టం చేసింది.

### ధరణిపై కమిటీ వేసిన రేవంత్ సర్కారు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన అంశాల్లో ప్రధానమైనది ధరణి పోర్టల్. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన ప్లాట్‌ఫామ్ ఇది. దీనిపై సుదీర్ఘకాలంగా వివాదం నడస్తోంది. ధరణి పోర్టల్ వల్ల ఎన్నో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, భూములు ఉన్న రైతుల తమ

6లో ▶

### చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా

## కాసాని జ్ఞానేశ్వర్

### - ఖరారు చేసిన కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తే అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది. బీఆర్ఎస్ తరపున చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పేరు ఖరారైనట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలో సమావేశమయ్యారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీలు, నేతలు సమావేశంలో పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణ, అభ్యర్థిత్వంపై సమావేశంలో చర్చ జరిగింది. సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి ఎన్నికల పోటీ నుంచి తప్పుకోవడంతో ప్రత్యామ్నాయంగా పోటీ చేసే అభ్యర్థి విషయమై సమావేశంలో చర్చించారు. కొన్ని వ్యక్తిగత, ఇతర కారణాల రీత్యా రంజిత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, ఆయన ఎక్కడకీ పోరని, పార్టీలోనే

6లో ▶

### టికెట్ల సర్దుబాటులో

## టీడీపీ, జనసేన, బీజేపీ

### - చంద్రబాబు నివాసానికి నేతల చర్చలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజకీయాలు వేడెక్కాయి. వచ్చే ఎన్నికల్లో కూటమిగా పోటీచేయనున్నట్లు టీడీపీ, బీజేపీ, జనసేన ఇప్పటికే ప్రకటించాయి. సీట్ల సర్దుబాటు మీద కూడా మూడు పార్టీల మధ్య ఇప్పటికే ఓ అవగాహన వచ్చినట్లు తెలిసింది. అయితే ఎవరెవరు ఎక్కడ పోటీచేయాలనే దానిపై మూడు పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా సమావేశం అయ్యాయి. ఉండవల్లిలోని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నివాసంలో మూడుపార్టీల నేతల మధ్య కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, బీజేపీ నుంచి కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బైజయంత్ పండా, జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్, ఆ పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల

6లో ▶

### దేవుడి సాక్షిగా డిప్యూటీ సీఎం

## భట్టికి అవమానం

### - సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్, బీఎస్పీ డిమాండ్



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి లక్ష్మీ నరసింహుని సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టికి విక్రమార్కకు అవమానం జరిగిందని బీఆర్ఎస్, బీఎస్పీ నేతలు విమర్శిస్తున్నారు. రెడ్డి నాయకుల దగ్గర ఓ ఎస్సీ బిడ్డను కింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు సహా పలువురు మంత్రులు సోమవారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా సీఎం దంపతులు తొలి పూజలో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ పాల్గొన్నారు. స్వామి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం సీఎం దంపతులు, మంత్రులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సమయంలో ఇతర మంత్రులు

6లో ▶

## అడుగంటుతున్న భూగర్భజలాలు

### - ఎండుతున్న పంటలుబీ కరువు కోరల్లో రైతులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో తాజా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జలాశయాలలో రోజురోజుకీ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. ఇప్పటికే చాలా ప్రధాన నగరాలలో తాగునీటి కష్టాలు కూడా

6లో ▶

## మిషన్ దివ్యాస్త్ర సక్సెస్

### - అగ్ని-5 ని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్-డీఆర్‌డీఓ తాజాగా మరో ఘనతను దక్కించుకుంది. పూర్తిగా భారత దేశ సాంకేతికతతో తయారు చేసిన మిషన్ దివ్యాస్త్రను మొదటిసారి విజయవంతంగా టెస్ట్ చేసింది. ఇది సక్సెస్ అయినట్లు డీఆర్‌డీఓ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అగ్ని-1 నుంచి అగ్ని-4 వరకు ఉన్న మిస్సైల్స్ కంటే ఈ అగ్ని-5 మిస్సైల్ మరింత

6లో ▶

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జెడ్పీటిసి మహేష్ గుప్తా



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) శివంపేట మండల్ మగ్దూంపూర్ గ్రామంలో తాజా మాజీ వార్డు సభ్యుడు ఎండీ నాజీరోదీన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆ కుటుంబాన్ని పరమాచరించిన ప్రముఖ సంఘ సేవకుడు మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సోమ అశోక్, కత్తి గిరిబాబు కత్తి నర్సింలు కత్తి శ్రీనివాసు కత్తి హనుమంతు కత్తి స్వామి కత్తి చెన్నయ్య కత్తి కృష్ణ కత్తి రాజశేఖర్ కత్తి రాజు షేక్ సాబేర్ ఎండి షాబుద్దీన్ ఎండి హర్షద్ సోము కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన

### తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు తాజామాజీ సర్పంచ్, బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు చెల్లించండి

## కలెక్టర్ కు వినతి పత్రం



మంథని (ప్రశ్న న్యూస్) గ్రామ పంచాయతీలలో తాము చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని చెల్లించాలని కోరుతూ రామగిరి మండల తాజా, మాజీ సర్పంచులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి వినతిపత్రం అందించారు. 2019-2024 వ సంవత్సరంలో మధ్య తాము గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. ముఖ్యంగా గ్రామాలలో సిమెంటు రోడ్డులు, డ్రైనేజీలు, ప్రకృతి వనాలు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, ట్రాక్టర్ డీజిల్ బిల్లులు, ఇతరాత్ర పనులకు లక్షలాది రూపాయలు వెచ్చించామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటికీ సంబంధించిన రాష్ట్ర, కేంద్ర ఆర్థిక అభివృద్ధి నిధులు 16 నెలలుగా పడలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండవీన ఓదెలు యాదవ్ (నాగపల్లి), అల్లం పద్మా తిరుపతి (పన్నూరు), పల్లె ప్రతిమ పివి రావు (రత్నాపూర్), గాజుల ప్రశాంతి (నవాబ్ పేట), మైదం కుమార్ (ఆదివారం పేట), బుర్ర పద్మ శంకర్ (బేగంపేట్), బడికెల విజయ శ్రీనివాస్ (లద్నాపూర్), చింతపట్ల నాగరాజు (పెద్దంపేట్), దాసరి శంకర్ (చందనాపూర్), జగన్నాధుల హరీష్ (సింగిరెడ్డిపల్లి) పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కరువు

## బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



మంథని( ప్రశ్నన్యూస్ ) మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నప్పటికీ ఇక్కడ పని ప్రదేశంలో అధికారులు టెంటు ఏర్పాటు చేయలేదని మంచినీటి సౌకర్యం మెడికల్ కిట్లు అందుబాటులో లేవని అన్నారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని వారానికి ప్లే స్లిప్పులు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కొలతలను తగ్గించాలని అధికారులను డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించి పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి పని దినాలను 200 రోజులకు పెంచి కూలీలకు ప్రమాద బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సమ్మయ్య,ఎనగందుల రవి,ఇసంపల్లి మహేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు

**- తెలంగాణవ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం - పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లు**

**- డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న ఊళ్లో కేసీఆర్, పీఎం ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న ఊళ్లో బీజేపీ ఓట్లు అడగాలి**

**- ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో మేం ఓట్లు అడుగుతాం - ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో పూజలు అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని, ఇంటి పెత్తనం తమ చేతిలో ఉంటే దానిని చక్కదిద్దే బాధ్యత ఆడ బిడ్డ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ ఇంట్లో పిల్లలు చదువుకుంటారని, ఆ కుటుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రెండేళ్ల పిల్లవాడు ఇప్పుడు పాతికేళ్ల వాడు అయ్యాడని, ఆయనకు పెళ్లి అయి పిల్లలు అయ్యే పరిస్థితి వచ్చిందని, వారికి సొంత ఇల్లు, వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం చెప్పారు.

### వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి.

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు.. డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే సర్పంచ్, ఎమ్ పి టి సి, జడ్పీటీసీ, రెండు సార్లు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల ముందు పదేళ్లలో పాటు చెప్పిందే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. పేదలు, అర్హులైన వారికే తాము ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, కోటీశ్వరులకు ఇవ్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన ఆయన మంచి మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్లు ఉన్న చోట్ల బీజేపీనాయకులు ఓట్లు వేయించుకోవచ్చని, అక్కడ తాము ఓట్లు అడగమని, అసలు రాష్ట్రంలో బీజేపీ ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. కానీ పెట్టుబడి దక్కక లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో దీక్షలు చేస్తుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం తుపాకీ తూటాలు పేల్చి రైతులను బలి తీసుకుందని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, రూ.15 లక్షలు కాదు కదా 15 పైసలైనా వేయలేదని ఆయన విమర్శించారు. 2014 ఎన్నికల ముందు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చి 92 రోజులు అయిందని, ఈ కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఇప్పటికే సుమారు 24కోట్ల పైచిలుకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేశారని ముఖ్యమంత్రి తెలిపారు. పేదలకు మెరుగైన చికిత్సలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని ముఖ్యమంత్రి అన్నారు. కట్టెల పొయ్యితో అనారోగ్యం బారిన పడుతున్న మహిళలను రక్షించేందుకు యూపీఏ ప్రభుత్వం రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇచ్చిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవులు చేపట్టాక రూ.400 సిలిండర్‌ను రూ.1200 చేశారని, రూ.55గా ఉన్న లీటర్ పెట్రోల్ ధరను రూ.110, రూ.50 ఉన్న లీటర్ డీజిల్ ధరను రూ.వంద చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పెరిగిన సిలిండర్ ధర భరించలేక గ్యాస్ పొయ్యి పైన పడేసి మహిళలు కట్టెలపొయ్యి వైపు వెళుతుంటే అలా వెళ్లవద్దని భావించి రూ.500కే సిలెండర్ ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించామన్నారు. అధికారంలోకి రాగానే రూ.500కు సిలెండర్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను భద్రాచలంలో, ఇల్లెందులో పాదయాత్ర చేస్తున్నప్పుడు, భట్టి విక్రమార్క ఇతర ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న సమయంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నారని, భూమి లేని తమ ఇళ్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, తాము కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నామని పేదలు తెలపడంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. అధికారంలోకి రాగానే దానిని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడు



టీవీ పెట్టుకున్నా, ఫ్యాన్ వేసుకున్నా బిల్లు రాదని, ఆడ బిడ్డలు రూపాయి రూపాయి కూడబెట్టి కరెంటు బిల్లులు కట్టనవసరం లేకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

### భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యకర్తలు ఎన్ని కేసులైనా తట్టుకున్నారని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకొని నిలబడ్డారని ముఖ్యమంత్రి కొనియాడారు. 2014, 2018తో పాటు మొన్నటి శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ ఎస్‌కు ఒక్కో సీటు చొప్పునే ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మొదటి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కేసీఆర్‌ను నమ్మలేదని, కేసీఆర్ మాయమాటలకు లొంగలేదని, అందుకే ఇందిరమ్మ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే మొదలుపెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

### యాదగిరిగుట్ట, భద్రాచలం ఆలయాల్లో ముఖ్యమంత్రి పూజలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేశారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భద్రాచలం వెళ్లారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

## వృద్ధాప్య పింఛన్లు నాలుగు వేలకు పెంచాలని పెన్షన్ దార్ల విజ్ఞప్తి




మంథని( ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వృద్ధాప్య పింఛన్లను 4000 రూపాయలకు పెంచుతామని చెప్పడం జరిగింది మూడు నెలల కాలం గడుస్తున్న ఇప్పటివరకు కూడా పాత పెన్షన్ 2000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు మంథని నియోజకవర్గంలోని వృద్ధాప్య పింఛన్లపై ఎంతోమంది పేదలు కొడుకుల మీద ఆధారపడకుండా ప్రభుత్వమిచ్చే పెన్షన్లతో జీవనం సాగిస్తున్నారు రేపు జరగబోయే క్యాబినెట్ మీటింగులో ఆర్ గ్యారంటీలలో భాగమైన వృద్ధాప్య పింఛన్లను నాలుగు వేలకు పెంచాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రజలకు నెరవేర్చాలని వృద్ధాప్య పెన్షన్ దారులు కోరుతున్నారు



## వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సేవలు అందించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు




సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్య%శీ%లో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రధాన ద్వారం వద్ద హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు సాయం చేసేందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ప్రజావాణికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులను వీల్ చైర్ లో కూర్చోబెట్టి దరఖాస్తుకు చేసుకునేందుకు తోడ్పాటు అందిస్తున్నారు. అలాగే నడవలేని వారికి నడవలేని వారికి మాన్యువల్ ట్రై సైకిల్స్, చెవిటి వారికి వినికిడి యంత్రాలు అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, జెడ్పీ సీఈఓ ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

సిరిసిల్ల(ప్రశ్న న్యూస్) జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి అర్జీలు స్వీకరించారు.

ప్రజావాణిలో వచ్చే దరకాస్తులు ఆయా శాఖల అధికారులు పరిశీలించి, వేగంగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 23, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 14, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 3, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి 3, చందుర్తి, కోనరావుపేట, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయాలు, టౌన్ ప్లానింగ్, ఉపాధి కల్పన, సర్వే, డీఆర్డీఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి.

# ప్రయోజనం లేని సీఎం రేవంత్ పర్యటన

**- మళ్ళీ నిరాశే**
**- ఆశలు ఆవిరి**
**- ప్రభుత్వ పథక వేదికనా లేక రాజకీయ వేదికనా**
**- ఆర్భాటంగా వచ్చారు. అభివృద్ధి మరిచారు**
**- బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ గౌడ్**

**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సోమవారం భద్రాచలంలో పర్యటించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో భద్రాచలం ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందని, భద్రాచలం పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం, భద్రాచలం పట్టణ, నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని భద్రాచలం నియోజకవర్గం ప్రజలు, ఏజెన్సీ ప్రాంత వాసులు గంపెడి ఆశలు పెట్టుకున్నారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వచ్చి ముఖ్యమంత్రితో సహా ఎనిమిది మంది మంత్రులు దర్శనం చేసుకున్నారు. దర్శనం అనంతరం పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఐదవ గ్యారంటీగా ఇందిరమ్మ ఇండ్లను, ఇంటి స్థలాలను రాష్ట్రస్థాయిలో ప్రారంభించే స్కీమ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, మంత్రివర్గంలోని మంత్రులు ప్రసంగించారు. ఎక్కడ కూడా భద్రాచలం రామాలయం, పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఏ ఒక్క హామీ కూడా ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలను తిట్టడమే పనిగా పెట్టుకున్నట్లు కార్యక్రమాన్ని నిర్వహించారని ఇతర పార్టీల నాయకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇండ్లను నిర్మిస్తామని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని, 22,500 కోట్ల రూపాయలతో పథకాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలకు వేదికగా కాకుండా రాజకీయ వేదికగా మారిందని పలువురు మాట్లాడుకోవడం గమనార్హం.

### పత్తా లేని భద్రాద్రి అభివృద్ధి నినాదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో భద్రాచలానికి నిధులు కేటాయిస్తారని ఎంత గానో ఎదురు చూసిన భద్రాద్రి ప్రజల ఆశలపై నీళ్ల చల్లినట్లు ప్రభుత్వం వ్యవహరించిందని బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవంలో భాగంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే వేదికగా, కేవలం మాజీ ముఖ్యమంత్రిని విమర్శించే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు.అంతేగాని భద్రాచల ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాంతంలో సమూలమైన సమస్యల పరిష్కారం కొరకు, ఆదివాసీ అస్తిత్వం కొరకు కొన్ని ఏళ్లుగా మగ్గుతున్న ప్రధాన సమస్యల పై కానీ, భద్రాచలం టెంపుల్ అభివృద్ధికి ఎటువంటి నిధులు కేటాయించి పోవడం, ఐదు పంచాయతీల సమస్యలపై స్పష్టమైన వైఖరి చెప్పకపోవడం కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచిందన్నారు. కేవలం మొక్కుబడి కార్యక్రమం ఎన్నికల స్టంట్ లో భాగమే ముఖ్యమంత్రి భద్రాచల ప్రాంత పర్యటన సాగిందని, అంతేగాని భద్రాచల ప్రాంతానికి ఎటువంటి ఉపయోగం లేని సభగా ఆయన అభివర్ణించారు.



## రంజాన్ పండుగకు సౌకర్యాలు కల్పించాలి

### పీస్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులు, మసీద్, ఈద్గా కమిటీలు, ముస్లిం నాయకులతో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు, ఈద్గాల వద్ద నిత్యం పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నమాజ్ చేసే సమయంలో విద్యుత్ సరఫరా లో కోతలు ఉండకూడదని సూచించారు. ఖబ్రస్థాన్ల వద్ద మొరం పోసి చదును చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని వివరించారు. పట్టణాల్లో మున్సిపల్, గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలీసులకు సూచించారు. పలువురు ముస్లిం నాయకులు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకురాగా, పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముస్లింలు అందరూ రంజాన్ పండుగను శాంతి యుతంగా, సుఖ శాంతులతో చేసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు రమేష్, రాజేశ్వర్, ఇంచార్జీ డిస్ట్రిక్ట్ మైనార్టీ అండ్ వెల్ఫేర్ ఆఫీసర్ రాధాబాయ్, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, డీసీఎస్ఓ జితేందర్ రెడ్డి, ఓఎస్డీ సురేమియా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన ప్రదర్శనలో సత్తా చాటిన తల్లంపాడు పాఠశాల

## సైన్స్ టీచర్ ను అభినందించిన డిఈఓ సోమశేఖర శర్మ





పాలేరు (ప్రశ్న న్యూస్) ఎన్జిసి (నేషనల్ గ్రీన్ కాప్స్) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సైన్స్ ప్రదర్శనలో ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నారు. బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఇతివృత్తంతో సాగిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో వ్యర్థాలను సద్వినియోగపరచుకుని ఆకరణీయమైన వస్తువులుగా,సృజనాత్మక కళాఖండాలుగా,అలంకరణ వస్తువులుగా తీర్చిదిద్దడం,ఉపయోగకరమైన సామాగ్రిగా మార్చే ఆలోచనను విద్యార్థుల్లో పొందుపరిచేందుకు ఈ విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు.పాత డీఈవో కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో జిల్లాలోని పలు పాఠశాలల నుంచి విద్యార్థులు తమ రూపొందించిన వస్తువులతో ప్రదర్శనకు హాజరయ్యారు. వీరిలో తల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకోగా, కూసుమంచి ఉన్నత పాఠశాలకు ద్వితీయ బహుమతి,గుదిమల్ల ఉన్నత పాఠశాలకు తృతీయ బహుమతులు దక్కాయి.విజేతలకు జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.



### - సైన్స్ టీచర్ ఉష కృషి అభినందనీయం

వైజ్ఞానిక ప్రదర్శనా పోటీల్లో తల్లంపాడు ఉన్నత పాఠశాలకు వరుస విజయాలు వరిస్తున్నాయి.గత నెలలో జరిగిన సైన్స్ డ్రామా పోటీల్లోనూ,ఎన్జీసి సైన్స్ ప్రదర్శనలలోనూ ఈ పాఠశాల విద్యార్థులు జిల్లా మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు.విద్యార్థుల్లో వైజ్ఞానిక భావాలను పెంపొందించేలా ప్రయోగాత్మక కార్యక్రమాలతో బోధన చేస్తూ వైజ్ఞానిక దృక్పథం ఏర్పరచడంలో ఉపాధ్యాయురాలు తంగేళ్లపల్లి ఉష కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తోటి ఉపాధ్యాయులు,తల్లితండ్రులు కొనియాడారు.
ఆదర్శవంతమైన బోధన ద్వారా పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకుని వచ్చారని తెలిపారు.

## సిరిసిల్ల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

### : సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతుసిరిసిల్ల పట్టణంలో సోమవారం రోజున నిర్వహించడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ, అంబేద్కర్ చౌక్, పాత బస్టాండ్, కొత్తచెరువు, పెద్దబజార్, వెంకటేశ్వర టెంపుల్ ,గాంధీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండ,ప్రజల్లో ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో టౌన్ సి.ఐ రఘుపతి, సాయుధ బలగాల సిబ్బంది, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) తెలంగాణ లోనీ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 21 వతేదీ వరకు పదకొండు రోజుల పాటు జరగనున్నాయి.నేడు మొదటి రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా విష్వక్సేనరాధన, స్వస్తివాచనం, రక్షబంధనం పూజలు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించి అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. అర్చకులు, ప్రధాన ఆలయ పునర్నిర్మాణం తర్వాత జరిగే 2వ సారి జరిగే బ్రహ్మోత్సవాలు కావున భారీగా ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు. బ్రహ్మోత్సవాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు, మంత్రులు పలువురు ఎమ్మెల్యేలు స్వామివారిని దర్శించుకుని ప్రభుత్వం తరఫునస్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే పదకొండు రోజులు భక్తులచే జరపబడే శాశ్వత, మొక్కుకళ్యాణాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన నరసింహ హోమం రద్దు చేశారు.ఈ పూజల్లో ఆలయ చెర్మెన్ నర్సింహ మూర్తి, ఆలయ ఈవో రామకృష్ణ రావు, పాల్గొన్నారు.



## కోళ్ల ఫామ్‌లో హత్య



కీసర( ప్రశ్న న్యూస్) ఒక వ్యక్తిని కత్తితో పొడిచి హత మార్చిన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర మండలం గోదుమకుంట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఓ కోళ్ల ఫామ్ లో బబ్లు (26)అనే ఒరిస్సా కు చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కభీచెంద్ర ప్రధాన్ కత్తితో కడుపులో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి.
రక్తపు మడుగులో ఉన్న అతన్ని స్థానికులు గమనించి ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న సమయంలో వ్యక్తి మరణించినట్లు ఆసుపత్రి వైద్యులుతెలిపారు.కేసు నమోదు చేసుకున్న కీసర పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుచరుల

# అక్రమాలపై చర్యలు ఉండవా.?

- మెయిన్ రోడ్ పైనే భారీ అక్రమ నిర్మాణం, అక్రమ సెల్లార్ కలెక్టర్ స్పందించరా.?
- దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ అవినీతిని ఎత్తిచూపుతున్న అక్రమ నిర్మాణం
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని దమ్మాయిగూడ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- లంచాలు ఇస్తే దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఎ అవినీతి అయినా చేయవచ్చా






ప్రజాప్రశ్న

పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో..


ప్రజాప్రశ్న

ఎమ్మెల్యే మల్లారెడ్డి పేరుతో

అక్రమ నిర్మాణాల జోరు

**దమ్మాయిగూడా (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అక్రమాలను అరికట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిగా విఫలమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాజీమంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్న రేవంత్ ప్రభుత్వం ఆయన అనుచరులపై మాత్రం చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా మారింది. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో నాగారం చౌరస్తా నుండి కీసరవెల్లి ప్రగతి నగర్ రహదారి పైన రెండంతస్తులకు అనుమతి తీసుకొని కమర్షియల్ షాపింగ్ మాల్ అక్రమ అంతస్తులు, అక్రమ సెల్లార్ వేసి ప్రభుత్వా ఆదాయానికి భారీ గండి కొట్టిన మల్లారెడ్డి అనుచరులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కు రహదారిపై ఉన్న ఈ అక్రమ నిర్మాణాలు కనిపించకపోవడం విడ్డూరంగా మారింది. నగర శివారులోనే ఇంత భారీ అక్రమ నిర్మాణం ఎక్కడా లేదని ఈ అక్రమ నిర్మాణం వెనుక దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉండి లక్షలలో లంచాలు తీసుకొని చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### కమిషనర్ కనుసైగల్లోనే..

దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ దృష్టికి అక్రమ నిర్మాణాలను పలుమార్లు స్థానికులు తీసుకువెళ్లిన చూద్దాం, చేద్దాం కూల్చి వేస్తాం అంటూ కాలక్షేపం చేస్తున్నారని అక్రమ నిర్మాణదారుడు భారీ స్థాయిలో అధికారులకు లంచాల నైవేద్యం ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి రెండు నోటీసులు జారీ చేసినా కూడా కూల్చివేతలు చేయకుండా కమీషనర్ మౌనంగా ఉన్నారని స్థానికులు ఆరోహిస్తున్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే ఆక్రమణ నిర్మాణాన్ని కూల్చివేయాలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

### ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుచరుల అక్రమాలపై చర్యలు ఉండవా.?

మేడ్చల్ నియోజకవర్గ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అనుచరుల అవినీతి అంతా ఇంతా కాదు గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నామంటూ వాళ్ళు చేసిన అవినీతి, అక్రమాలకు అధికారులు సైతం విస్మయానికి గురవుతున్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రగతి నగర్ లో రెసిడెన్షియల్ పర్మిషన్ తో కమర్షియల్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణాలు చూస్తే మల్లారెడ్డి అనుచరుల అక్రమాలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ అక్రమాలకు అవినీతికి మున్సిపల్ అధికారులు తోడు కావడంతో ఇంకేముంది లంచాలే పరమావధిగా ఆకాశాన్ని అంటే అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నయన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## హరీష్ రావు వ్యాఖ్యాలను ఖండించిన

# డ్రైవర్ల సంఘం

**హైదరాబాద్** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వ ఉద్యోగులపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం ఖండించింది. ఏసీల్లో ఉండే ఉద్యోగులకు ముందుగా జీతాలు ఇస్తున్నారని హరీష్ రావు వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ మంజీత్ సింగ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఖైరతాబాద్ లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర కీలకమైనదని... ఉద్యోగులు కూడా రైతు కుటుంబాల నుండే వచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీన తమకు జీతాలు వెయ్యడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు వారు కృతజ్ఞతలు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన మూడు డీఏ లను చెల్లించలేదని... రియంబర్స్ మెంట్ బిల్లులు ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. అలాగే జీవో నెం 5ను రద్దు చేసి , నూతన వాహనాలను కొనుగోలు చేసి డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఫైర్ డ్రైవర్ల ఎమర్జెన్సీ డ్యూటీ డ్రెస్ అలవెన్స్ ను పెంచి... ట్రైనింగ్ పూర్తయిన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన ఓ.డి సౌకర్యాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సైబర్ మోసాలపై అవగాహనా సదస్సు

**రామగుండం** ఎన్టీపీపీ జ్యోతీనగర్ లోని ఎస్బీఐ బ్యాంకు లో లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, లిలిలి. ఇఎవతీఇతీతిఎవ. ఐనీల.తిని, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా ష్ట్రబిబిజూబ://ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, డీ. శ్రీనివాస్, నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

## తెలంగాణకు కాబోయే సీఎంను...

**హైదరాబాద్ :** హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ లను ఓడించిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రిని అవుతానని తన మనసులో మాట బయటపెట్టారు. రేపొద్దున తాను ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు తన గాళ్ ఫ్రెండ్‌కు కేబినెట్ హోదా ఇస్తానంటూ సంచలనానికి తెరతీశారు. 2028లో తాను సీఎం ప్లాన్ లో ఉన్నానని, ఆ తరువాత వాళ్లను విడిచి పెట్టేది లేదన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజకీయ సన్యాసం తీసుకుంటా అని ఇటీవల ఎలాగైతే అన్నారో.. ఇప్పుడు మరో ఛాలెంజ్ చేశారు. బీజేపీ అధికారంలోకి రాకపోతే తాను ఎవరికీ ముఖం చూపించనని స్పష్టం చేశారు.డబ్బులు కలెక్షన్ చేస్తే ఎవరైనా సరే వీపులు పగలకొడతా అంటూ లంచం తీసుకునే అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. డబ్బు వ్యవహారం తీసుకుంటే తాను ఎంతకైనా తెగించి మాట్లాడతా, ఎక్కడి వరకైనా వెళ్తానన్నారు. తాను రోడ్డు మీదకు వచ్చే వరకు చూసుకుంటూ కూర్చుంటే, అది అధికారులకు.. వారి వెనక ఉన్న వారికి అంత మంచిది కాదని హితవు పలికారు. సిన్సియర్ అధికారులను కాళ్లు మొక్కు నైజం తనదని, నిజాయితీ లేని వాళ్లు, లంచం తీసుకునే వారికి తన వార్నింగ్ అన్నారు. తమలో నిజాయితీ లేదని, తమ వల్ల కాదని భావిస్తే కామారెడ్డి నుంచి వాలంటరీ ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని వెళ్లిపోవాలని సూచించారు. తాను ముక్కుసూటి వ్యక్తినని, తన నైజం ఇంతేనని ప్రజలకు, అధికారులకు మరోసారి స్పష్టం చేశారు. తాను మార్పు కోరుకుంటున్నానని, ప్రజా ప్రతినిధులు నిజాయితీగా ఉంటే.. అధికారులు సైతం అంతే నిజాయితీపరులుగా ఉంటారని నమ్మే వ్యక్తిని తానని చెప్పారు.

## ఆస్ట్రేలియాలోదారుణ హత్యకు

# గురైన శ్వేత

### - ప్రేమించి... పెళ్లిచేసుకొని.. చంపేసి

**హైదరాబాద్ :** ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను హత్య చేసి చెత్త డబ్బాలో కుక్కి అటవీ ప్రాంతంలో పడేశాడు భర్త. ఈ ఘటన ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో చోటు చేసుకుంది. అయితే హత్యకు గురైన వివాహిత హైదరాబాద్?కు చెందిన మహిళగా గుర్తించారు అక్కడి పోలీసులు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు విక్టోరియా పోలీసులు. హైదరాబాద్?కు చెందిన వివాహిత ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైంది ప్రేమించి పెళ్లాడిన భర్త ఆమెను హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని చెత్త డబ్బాలో కుక్కి అటవీ ప్రాంతంలో పడేశాడు. తన ఇద్దరి కుమారులను తీసుకొని తిరిగి హైదరాబాదు?కు వచ్చాడు. కాప్రా బృందావన్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి బాలిశెట్టి గౌడ్ పెద్ద కుమార్తె శ్వేత ఎం ఫార్మసీ కోసం 2009లో ఆస్ట్రేలియాకు వెళ్ళింది. శ్వేతకు అప్పటికే అశోక్ నగర్?కు చెందిన అశోక్ రాజుతో పరిచయం అయింది. అశోక రాజు ఆస్ట్రేలియాలో సాఫ్ట్వేర్ గా పని చేస్తున్నాడు. 2012లో హైదరాబాదులో వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు.ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో పాయింట్ కుక్?లో స్థిరపడ్డారు. అయితే ఇద్దరి మధ్య కొంతకాలంగా మనస్పర్ధలు వస్తూ ఉన్నాయి. ఈనెల 5న చివరిగా తల్లిదండ్రులతో ఫోన్ మాట్లాడిన శ్వేత తరచూ గొడవలు జరుగుతున్నాయని భర్తపై పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఈనెల 5న గొడవ జరగ్గా అశోక్ రాజు, శ్వేత గొంతు నిలిమి హత్య చేశాడు. అనంతరం చెత్త డబ్బాలో కుక్కి కారులో 82 కిలోమీటర్ల దూరంలో బక్రీద్ ప్రాంతంలో పడవేశాడు.

అనంతరం హైదరాబాద్?కు వచ్చిన భర్త కుమారుడ్ని భార్య తల్లిదండ్రులకు అప్పగించి విషయాన్ని తెలియజేశాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి.. బాలిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విదేశాంగ శాఖ మంత్రికి కిషన్ రెడ్డి లేఖ రాసినట్లు తెలిపారు. అశోక రాజును అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న విక్టోరియా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో తెలంగాణకు చెందిన వివాహిత దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ కు చెందిన మాదగాని బాల్‌శెట్టిగౌడ్ కుమార్తె చైతన్య (శ్వేత).. తన భర్త అశోక్ రాజ్ తో కలిసి విక్టోరియా రాష్ట్రంలోని పాయింట్ కుక్ సమీపంలో గల మిర్కావేలో నివాసం ఉంటున్నారు. వీరికి మూడేళ్ల బాబు ఉన్నాడు. కొద్ది రోజుల క్రితమే చైతన్య భర్త అశోక్ రాజ్ తో కలిసి విదేశాలకు వెళ్లారు. వారి ఇంటికి 86 కి.మీ దూరంలోని చెత్తబుట్టలో శనివారం ఆమె మృతదేహం లభ్యమైంది. విక్టోరియాలోని బక్లీలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. భర్తే ఆమెను హతమార్చినట్లు గుర్తించారు. భార్యను చంపిన అనంతరం కుమారుడిని తీసుకుని అశోక్ రాజ్ హైదరాబాద్ వచ్చాడు. అత్తగారింట్లో కొడుకుని వదిలిపెట్టి తిరిగి ఆస్ట్రేలియా వెళ్లిపోయాడు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన విక్టోరియా పోలీసులు భర్తే నిందితుడని తేల్చారు. ప్రస్తుతం అతన్ని అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరోవైపు, ఏపీకి చెందిన ఓ వైద్యురాలు ఆస్ట్రేలియాలో ప్రమాదవశాత్తు మృతి చెందారు.

కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన యువ వైద్యురాలు వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్ లోని బాండ్ విశ్వ విద్యాలయంలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఈ నెల 2న స్నేహితులతో కలిసి సరదాగా ట్రెక్కింగ్ వెళ్లిన ఆమె ప్రమాదవశాత్తు కాలు జారి లోయలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని స్నేహితులు తల్లిదండ్రులకు చేరవేశారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు. ఉజ్వల తనకు ఇష్టమైన విభాగంలో పీజీ చేసి ఉన్నత స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. ఇంతలోనే ఇలా మృత్యువు కబళించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరంలోని స్వగ్రామానికి వైద్యురాలు ఉజ్వల మృతదేహం శనివారం చేరుకుంది. ఈ క్రమంలో ఆమె పార్థివ దేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు భోరున విలపించారు. ఉంగుటూరు మండలం ఎలుకపాడులో అంత్యక్రియలు నిర్వహించారు.

## వీగిపోయిన మీర్పేట్ మేయర్‌పై

# అవిశ్వాస తీర్మానం

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. మెజార్టీ సభ్యులు లేకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. 31 మంది గాను 29 మంది వచ్చారు. ఇద్దరు గై హాజరు కావడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది

## శ్రీవారి దర్శనానికి టీటీడీ మాజీ బోర్డు సభ్యులు నిబంధనలు పాటించాలి

టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులకు సంవత్సరంలో కొన్నిసార్లు మాత్రమే వారి కుటుంబ సభ్యులతో (భార్య, పిల్లలతో ) శ్రీవారి దర్శనం చేసుకునే అవకాశం బోర్డు కల్పించిందని టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. అయితే కొందరు మాజీ బోర్డు సభ్యులు ఈ నిబంధనకు విరుద్ధంగా తమ కుటుంబ సభ్యులతో కాకుండా ఇతరులను వెంట బెట్టుకొని శ్రీవారి దర్శనం కొరకు పదే పదే రావడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. మాజీ బోర్డు సభ్యులు ఆ హోదాలో కేవలం వారి కుటుంబ సభ్యులతో మాత్రమే శ్రీవారి దర్శనానికి రావాలే తప్ప, ఇతరులను వెంట బెట్టుకుని వస్తే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ శ్రీవారి దర్శనానికి అనుమతించేది లేదని ఆయన అన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**గుంటూరు** హత్య కేసులో నిందితుడిని లాలాపేట పోలీసులు అరెస్ట్ చేసారు. గత నెల 25వ తారీకు ఏలూరు బజారు 2వ లైన లో ఆదివారం అర్ధరాత్రి హత్య జరిగింది. హత్య కాబడిన వ్యక్తిది తోట శ్రీను(32)గా గుర్తించారు. ఒంగోలు నుంచి వలస వచ్చి గుంటూరు నగరంలోని కూలిపనులు చేసుకుంటూ లాడ్జిల్లో ఉంటూశ్రీను జీవనం కొనసాగిస్తున్నాడు. ఈస్ట్ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి నచికెట్ షెల్కే, లాలాపేట సిఐ పి.దేవ ప్రభాకర్ నిందితుడి యొక్క వివరాలు మీడియా ముఖంగా వెల్లడించారు. పని చేసుకొని తను తెచ్చుకున్న డబ్బులను తన దగ్గర నుంచి రోజు బెదిరించి శ్రీను లాకుండటంతో ఆగ్రహించిన బొమ్మగాని సతీష్ ఫిబ్రవరి నెల 25 అర్ధరాత్రి హత్య చేసినట్టు వెల్లడించారు. తోట శ్రీనుకి మద్యం త్రాగించి మద్యం మత్తులో వున్న శ్రీను నీ బండరాయితో తలమీద మోది హత్య చేసినట్లుగా హంతకుడు బొమ్మగాని సతీష్ ఒప్పుకున్నాడని సిఐ వెల్లడించారు.

## రెండు రోజుల్లో టీడీపీలోకి మాగుంట

**ఒంగోలు** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రెండు రోజుల్లో టీడీపీలో చేరనున్నారు. ఇవాళ టీడీపీ నేతలు ఆయన్ను కలిశారు. పార్టీలోకి రావాలని చంద్రబాబు తనను ఆహ్వానించారని మాగుంట చెప్పారు. తన కుమారుడు ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేస్తారని తెలిపారు. ఇవాళ ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు మాగుంటతో సమావేశమై, పలు అంశాలపై చర్చించారు.

## ఓఎన్జీసీ నష్టపరిహార మత్స్యకార సభలో పాల్గొన్న పొన్నాడ

**ముమ్మడివరం** ముమ్మిడివరం కొండాలమ్మ చింత వద్ద ఒ.ఎన్.జి.సి నష్టపరిహార మత్స్యకార సభ స్దానిక శాసనసభ్యుడు పొన్నాడ సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుండీ భారీ సంఖ్యలో మత్సకారులు ఈ సభకు హాజరయ్యారు. చమురు సంస్థల కార్యకలాపాల ద్వారా నష్టపోయిన మత్స్యకారులకు అండగా జగనన్న ప్రభుత్వం నిలిచిందని పొన్నాడ అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన 23,458 మందికి, రూ.47,000 వేలు అందించామని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు 4 విడతలుగా ఒక్కో మత్స్యకారుడికి 2,07,000 రూపాయలు అందచేసామని అన్నారు.

ఈరోజు ఐదవ విడతగా 23,458 మంది మత్స్యకారులకు 161 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, ఒక్కో లబ్ధిదారునికి 69,000 రూపాయలు చొప్పున అందనున్నాయని పొన్నాడ తెలిపారు.రాజోలు శాసనసభ్యుడు రాపాక వర ప్రసాద్ ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభలో రాపాక వర ప్రసాద్ మాట్లాడుతూ తనను వై.ఎస్.ఆర్.సి.పి తరపున అమలాపురం పార్లమెంటు మెంబరుగా జగనన్న నియమించారని.. తన తమ్ముడు పొన్నాడను ముమ్మిడివరం ఎమ్.ఎల్.ఏ గా, తనను అమలాపురం ఎం.పి గా మీరందరూ ఓట్లు వేది గెలిపించాలని రాపాక సభకు వచ్చిన వారిని అభ్యర్థించారు.

## ఏసీబీ వలలో కడప కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిణి




**కడప** చుక్కల భూమి పరిష్కారం కోసం 50 వేలు లంచం తీసుకుంటూ కడప కలెక్టరేట్ లో సీ సెక్షన్ సూపరిండిండెంట్ ప్రమీల ఏసీబీకి చిక్కారు. వైయస్సార్ జిల్లా వీరపునాయని పల్లె మండలం వల్లుర్తి గ్రామానికి చెందిన వీరపుశేఖర్ 6 ఎకరాల పొలం చుక్కల భూమి కింద నమోదైంది. దానిని చుక్కల భూమి లిస్ట్ నుంచి తీసివేయడానికి అంప్లై చేసుకున్నాడు. ఆ ప్రాసెస్ లో ఫైల్ ప్రమీణ దగ్గరకు వచ్చింది. నీపని చేసిపెట్టాలంటూ లక్షా 50 వేల లంచంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేసింది. అందులో భాగంగా 50 వేల అడ్వాన్స్ గా ఇస్తూ ఏసీబీకి సమాచారం ఇవ్వడంతో వారు ట్రాప్ చేసి పట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే లంచగొండి అధికారిని ఏసీబీ పట్టుకోవడంతో కలెక్టరేట్ లో పనిచేసే అధికారులు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.

## సిద్ధం సభలకు ప్రజాధరణ ఓర్వలేకే..

**నెల్లూరు** సిద్ధం సభ లపై టీడీపీ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఘటుగా స్పందించారు. ఈ సందర్భంగా సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ.. సిద్ధం సభలకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకే టిడిపి అక్కసు వెలగకుతుందన్నారు. ఏర్పాటుచేసి గ్రీన్ మ్యాట్ కూడా గ్రాఫిక్స్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గ్రాఫిక్స్ ప్రశ్నించారు. చంద్రబాబు పవన్ కలయిక జగన్ ని ఏమి చేయలేక ఢిల్లీకి వెళ్లి మోకరిల్లారని విమర్శించారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం



**కడప** జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా సోమవారం ఇడుపులపాయ, పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు గన్నవరం నుండి బయలుదేరి ఉదయం కడప విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. కడప విమానాశ్రయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామ సుబ్బారెడ్డి, ఎం. రామచంద్రా రెడ్డి, డి.సి. గోవిందరెడ్డి, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, రఘురామిరెడ్డి, దాసరి సుధ, మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, సుధీర్ రెడ్డి ఇతర నాయకులు అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి పులివెందుల లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

# టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు



**తిరుమల** తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. స్విమ్స్ ఆసుపత్రిలో రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 479 నర్సు పోస్టులు క్రియేట్ చేసేందుకు ఆమోదం తెలిలపింది. టీటీడీలో గతంలో చాలామంది నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్వోఆర్) ద్వారా కాకుండా బోర్డు ఆమోదంతో పరిపాలనా సౌలభ్యం కొరకు కాంట్రాక్టు/పొరుగుసేవల ఉద్యోగులను తీసుకోవడం జరిగింది. జి.ఓ.నం.114 ప్రకారం కొన్ని నిబంధనలను సడలించి వారి సేవలు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపాలని నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులందరికీ ఎలాంటి సిఫారసు లేకుండా హాస్టల్ వసతి కల్పించడం కోసం అవసరమైన హాస్టళ్ల నిర్మాణానికి ఆమోదం, - రూ.1.88 కోట్లతో తిరుమలలో భక్తుల సౌకర్యార్థం పిఏసి-1 లో 10 లిఫ్టులు ఏర్పాటుకు టెండరు ఆమోదం, రూ.1.50 కోట్లతో బాలాజి నగర్ తూర్పువైపున, అదేవిధంగా, శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ఔటర్ కార్డన్ ప్రాంతంలో మిగిలిపోయిన ఫెన్సింగ్ ఏర్పాటుకు ఆమోదం, రూ.14 కోట్లతో తిరుమలలో టీటీడీ ఉద్యోగుల పాత సి టైప్, డి టైప్, కొత్త సి టైప్, డి టైప్ క్వార్టర్లలో మిగిలి ఉన్న 184 క్వార్టర్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆమోదం, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని భాష్యకార్ల సన్నిధిలోని మకర తోరణానికి, శ్రీ పార్థసారథిస్వామి, శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి తిరువాభరణాలకు బంగారు పూత పూసేందుకు ఆమోదం, టీటీడీ ఐటీ సేవల కోసం టైర్ 3 డేటా సెంటర్, డిజాస్టర్ రికవరీ సెంటర్ ఉన్నాయి. ఐటి స్టాండర్డ్ ప్రోటోకాల్ ప్రకారం లైఫ్సైకిల్ మేనేజ్మెంట్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఏడు సంవత్సరాలకోసారి టెక్ రీప్లేస్మెంట్ చేయాలి. ఇందులోభాగంగా ఐదేళ్ల పాటు డేటా సెంటర్ల మెయింటెనెన్స్ కోసం రూ.12 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపింది.

టీటీడీ ఆధ్వర్యంలో 15 చారిత్రాత్మక, పురాతన ఆలయాలు, 13 టీటీడీ నిర్మించిన ఆలయాలు, 22 ఆధీనంలోకి తీసుకున్న ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాల్లో అవసరమైన అభివృద్ధి పనులను శ్రీవాణి ట్రస్టు నిధుల ద్వారా చేపట్టేందుకు పాలన అనుమతికి ఆమోదం, ఇటీవల ఘాట్ రోడ్డులో ప్రమాదవశాత్తు మరణించిన తిరుమల శ్రీవారి ఆలయ పరిచారిక శ్రీయతిరాజన్ నరసింహన్ కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# గ్లకోమా రహిత జిల్లా లక్ష్యం

**- ఈ నెల మార్చి10 నుండి 16 వరకు ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ**




**తిరుపతి** గ్లకోమా రహిత జిల్లా లక్ష్యంగా వైద్యాధికారులు ప్రజల్లో గ్లకోమాపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ అన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు ఈ నెల మార్చి10 నుండి 16 వ తేదీ వరకు 7 రోజుల పాటు జరుగుతున్న ప్రపంచ గ్లకోమా వారోత్సవాలలో భాగంగా జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు వైద్య , ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి గ్లకోమా వారోత్సవాల బ్యానర్ ను కలెక్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ గ్లకోమా కళ్ళకు సంబందించిన వ్యాధి అని ఈ వ్యాధి రావడం ద్వారా నెమ్మదిగా కంటి చూపు తగ్గడం జరగుతుందని, గ్లకోమా రహిత జిల్లా లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఈ నెల 10 వ తేదీ నుండి 16 వరకు జరగుతున్న వారోత్సవాలలో గ్లకోమా లక్షణాలు ఉన్న వారు, 35 నుండి 40 వయస్సు పైబడిన వారు, గతంలో ఎప్పుడైనా కను గ్రుడ్డు పై గాయం వంటివి అయిన వారు, స్టెరాయిడ్ మందులు అధికముగా వాడుతున్న వారు, బి.పి, షుగర్ వ్యాధిగ్రస్తులు, రక్త సంబంధీకులలో ఎవరికైనా గ్లకోమా ఉన్న వారు ఈ పరీక్షలు చేయించుకోవాలని ఈ పరీక్షలు తిరుపతిలోని రుయా ఆసుపత్రి నందు ఉచితముగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ శ్రీ హరి, డి.పి.ఎం కంటి వెలుగు మధు బాబు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిస్కారానికే ప్రాధాన్యత

**- మేయర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్**



**తిరుపతి :** ప్రజల నుండి వచ్చే సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులనుద్దేశించి తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో మేయర్, కమిషనర్ అర్జీలను స్వీకరించారు. సోమవారం జరిగిన డయల్ యువర్ కమిషనర్ కు 17, స్పందనకు 18 సమస్యలపై పిర్యాధులు వచ్చినాయి.

ముఖ్యమైన పిర్యాధుల్లో చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో ఒక ఖాళీ స్థలంలో ఆవులును మేపుతూ, వాటి పేడను కాలువల్లోకి వదలడం వలన పాములు కూడా వస్తున్నాయని, సుందరయ్య నగర్ నాల్గవ క్రాస్ నందు డ్రైనేజ్ కొరకు రోడ్డును త్రవ్వేసి తరువాత సరిగా పూడ్చలేదని, ఎల్.ఎస్ నగర్లో కంకర వేసి వదిలేసారని, త్వరగా రోడ్డును పూర్తి చేయించాలని, లీలామహల్ వద్ద డివైడర్లలో మొక్కలకు నీరు లేక ఎండిపోతున్నాయని, కేబి లే అవుట్ పార్క్ వద్ద టెంకాయల మండి వలన శబ్ధ కాలుష్యం అధికంగా వున్నదని అదేవిధంగా కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్ స్పందిస్తూ పిర్యాధులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, ఫైర్ అధికారి శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నయూమ్ అనుచరుడి వీరంగం..

**- డయాగ్నోస్టిక్ సెంటర్ యజమానిపై హత్యాయత్నం**

**యాదాద్రి భువనగిరి :** యాదాద్రి జిల్లాలో దారుణం చోట చేసుకుంది. రౌడీ షీటర్ నయీమ్ అంతమైనా అతని అనుచరుల దాడులు శృతి మించుతున్నాయి. తాజాగా నయూమ్ అనుచరుడు, రౌడీ షటర్ వీరంగం సృష్టించారు. భువనగిరిలో సాయితేజ డయాగ్నోస్టిక్ యజమాని శిగ నరేష్ పై హత్యా యత్నానికి ప్రయత్నించాడు.అందరూ చూస్తుండంగానే పట్టగపగలు రౌడీ షీటర్ బాబా నరేష్పై కత్తితో దాడి చేశాడు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఈ ఘనటతో స్థానికులు భయంతో పరుగుల తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతం అవ్వుతున్న పరవాడ ప్రాంత వాహనాదారులు



**పరవాడ** మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామానికి చుట్టూ పక్కల ఫార్మాసిటీ,ఎన్టిపిసి, హిందూజా పరిశ్రమలు దగ్గరగా ఉండం వలన ఇటుగా ప్రయాణిచే వాహనాలు సంఖ్య రోజూ రోజూకి పెరుగుతూ వస్తుంది దీనితో నిత్యం ఈ ప్రాంతం ప్రజలు మరియు గ్రామ రహదారులు వేబండి ప్రయాణిస్తున్న ప్రయాణికులు ట్రాఫిక్ సమస్యవలన ఎన్నో అవస్థలు పడుతున్నారు.పరవాడ ఊటగెడ్డ జంక్షన్ నుంచి సభాస్టేషన్ కూడలి వరకు నిత్యం ట్రాఫిక్ రద్దిగా మారుతుంది కొన్ని సందర్బలలో గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి ఏర్పడుతుంది.ఇటుగానే హిందూజా పరిశ్రమకు సంభందించిన బొగ్గు లారీలు ప్రయాణిస్తూ ఉండం వైజాగ్ సిటీ నుంచి అచ్చుతాపురంలో ఉన్న ఎస్ఇజెడ్ లోఉన్న పరిశ్రమలకు వచ్చే వాహనాలు ఇదే రహదారి గుండా ప్రయాణిస్తుడడం తో సమస్య రోజూ రోజూ కి జటిలం అవ్వుతుంది.ఈ ట్రాఫిక్ సమస్యతో ఇక్కడ పరవాడ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని పై పోలీస్ శాఖ వారు ప్రత్యేక దృష్టి పెట్టి ట్రాఫిక్ సమస్య కల్గకుండా చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

# పరవాడలో అభివృద్ధికి ఆమడ దూరంలో జగనన్న కాలనీలు



**పరవాడ** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు- పేదలుందరికి ఇల్లు పధకంలో భాగంగా అర్హులు అందరికి పట్టాలు ఇచ్చి లబ్దిదారులుతో యుద్ధప్రాతిపధిక మీద ఇల్లు నిర్మాణాలు చెయ్యించిన ప్రభుత్వం వాళ్ళకి కనీస సదుపాయలు ఏర్పాటు చెయ్యడంలో విఫలం అయ్యింది. పరవాడ గ్రామంలో సుమారు 300 మంది వరకు ప్రభుత్వం నుంచి ఇల్లు పట్టాలు పొందితే అందులో 80 శాతం లబ్ధిదారులు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు కూడా చేశారు. వైస్సార్సీపీ ప్రభుత్వ పెద్దలు జగనన్న కాలనిలను రాష్ట్రములో గ్రామాల అభివృద్ధికి ఒక నిదర్శనంగా చూపిస్తూ నినాదలు చేస్తున్నా ఇప్పటికి అవి అభివృద్ధికి చాలా దూరంలో ఉండిపోయాయి.జగనన్న కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలకు రహదారులు,మురికి కాల్వలు,త్రాగునిరు సదుపాయలు కల్పించలేకపోవడం ప్రభుత్వ అధికారులు,పాలకుల విఫలంగా చెప్పవచ్చు.రహదారులు,మురికి కాల్వలు సరిగ్గా లేకపోవడం వలన కాలనీ వాసుల వాడకం నీరు రహదారులు పైన నివాసాలు మధ్య నిల్వ ఉండి ఆ నివాస ప్రాంతాలు మురికివాడలాగా తయారీయ్యి దోమలకు కిటకాలకు నిలయంగా మారుతున్నాయి.ఈ సమస్యలు పై పంచాయతి అధికారులకు,పంచాయతీ పాలకవర్గంకి ఎన్నీ సార్లు మోరపెట్టుకొన్న ఎవ్వరూ నోరు మేధపడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇదే విషయం పంచాయతీ పెద్దలు దృష్టికి తీసుకువెళ్ళితే పంచాయతీలో సరిపడా నిధులు లేవని జవాబులు ఇస్తున్నారని జగనన్న కాలనీవాసులు ఓకింత ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి అయ్యిన ఈ కాలనిలలో అభివృద్ధికి పంచాయతీ పాలకలు సరైయినా ప్రణాళికలు సిద్ధం చేసికొని ప్రజల ముఖ్య సదుపాయలు అయ్యిన రహదారులకి ,కల్వలకి ఒక రూపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జగనన్న కాలనీవాసులు కోరుతున్నారు.

# పార్టీ మారడం లేదు పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట** పార్టీ మారుతున్నట్లు తనపై జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాన్నీ ఖండిస్తున్నా. పార్టీ మార్పు ప్రచారం ప్రత్యర్థుల కుట్ర మాత్రమేనని టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఎలాంటి కారణాలు చూపకుండా వార్తలు రాస్తున్న వారిపై పరువు నష్ట దావా వేస్తాం. నా రాజకీయ ప్రయాణం తెరిచిన పుస్తకం. ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పుడు పార్లమెంట్ టికెట్ పై హామీ ఇచ్చారు. పార్టీ నిర్ణయం బాధగా ఉన్నా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటా. రేవంత్ నా చిన్ననాటి మిత్రుడు ఆయనకు పూర్తి మద్దతు ఇస్తా. చివరి శ్వాస వరకు కాంగ్రెస్ , రేవంత్ తోటే ఉంటా. నన్ను బద్నాం చేసే చర్యలు మానుకోవాలి. ఏ పార్టీలు నన్ను సంప్రదించలేదు , ఆ ధైర్యం ఎవరికి లేదు. జీవిత కాలం కాంగ్రెస్ కి , సూర్యాపేట ప్రజలకు అంకితం. నల్లగొండ పార్లమెంట్ టికెట్ పై నాతో అధిష్టానం సంప్రదింపలు జరిపారు. నాకు సముచిత స్థానం కల్పిస్తామని ఏఐసీసీ నుండి స్పష్టమైన హామీ ఉందని అన్నారు

# ఘనంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం గ్రామ శివారు ఆకేరు వాగు పరిసరాల్లో గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ నిర్మాణ దాత నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎం ఎల్ ఏ రామ చంద్రు నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు.

ఘనంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాల తో జీవించేలా గంగమ్మ తల్లి దీవెనలు అందించాలి అనీ స్థానిక ఎం ఎల్ ఏ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రమసహాయం సురేందర్ రెడ్డి స్థానిక సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశం జనసేన బిజెపి కలయిక చరిత్రాత్మకం

**- ఈ మూడు పార్టీల విజయాన్ని ఎవరు కూడా అడ్డుకోలేరు**

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి నందగోపాల్ రెడ్డి**



**బద్వేలు** తెలుగుదేశం జనసేన బిజెపి కలయిక చరిత్రాత్మకుమని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి నందగోపాల్ రెడ్డి సోమవారం సంయుక్తంగా తెలిపారు 2019 జరిగిన తప్పును 2024 ఎన్నికల్లో ఓటర్లు మరో తప్పు చేయబోరని వారు అన్నారు వైసిపి నిరంకుశ పాలన తుద ముట్టించేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారుమూడు పార్టీల కలయికను రాష్ట్ర ప్రజలంతా స్వాగతిస్తున్నారని అన్నారు 2014 ఎన్నికలు తిరిగి రిపీట్ అవుతాయని వారు పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావడం సత్యమని అన్నారు

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వ్యవస్థలు నాశనం అయినట్టు తెలిపారు ఒక్క ఛాన్స్ పేరుతో పాలనలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినట్లు ఆరోపించారు మూడు రాజధానులు కడతానని ఉన్న రాజధానిని నాశనం చేసినట్లు వారు ఆరోపించారు రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల కారణంగా జనసేన బిజెపి పార్టీలతో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకున్నట్లు వార్తలు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి వేసినట్లు తెలిపారు అప్పుల ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి మార్చి వేసినట్లు ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కులంతో సంబంధం లేకుండా బీసీ ఎస్సీ మైనార్టీలపై దాడులు పెరిగిపోయినట్లు ఆరోపించారు

వైసిపి పాలన అంటే కేవలం జగన్ రెడ్డి విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి ధనుంజయ రెడ్డి మాత్రమే ప్రజలు నమ్ముతున్నారని వారు అన్నారు ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారు వైసిపి బీసీ సెల్ అధ్యక్షుడు గంగా కృష్ణమూర్తి మాటల్లోనే అర్థమవుతుందన్నారు బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు లాంటిదని జయహో బీసీ కార్యక్రమం ద్వారా రుజువైందన్నారు ఇంత అరాచక జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని సూర్యనారాయణ రెడ్డి నంద గోపాల్ రెడ్డి పేర్కొన్నారు

# భవన నిర్మాణ కార్మికసంఘం

**- జిల్లా మహాసభ కరపత్రాల విడుదల! - చలో తణుకు జయప్రదానికై పిలుపు!**



**తాడేపల్లిగూడెం :** సమస్యల పరిష్కారం కోసం భవననిర్మాణ కార్మికులు సంఘాన్ని పటిష్టం చేసుకోవాలని, మార్చ్ 15 వ తేదీన తణుకులో జరగనున్న సంఘం జిల్లా 6వ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపు ఇచ్చారు.మార్చ్ 15 న తణుకులో జరగనున్న పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం 6 వ మహాసభల కరపత్రాలను సిపాయిపేట భవన నిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు.ఈసందర్భంగా ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాపరిధిలో భవననిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు మూడులక్షల మంది ఉన్నారని, కార్మికుల జీవన స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని, ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడం లేదని అన్నారు. వారి సంక్షేమంకోసం , హక్కులకోసం జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. సంఘాన్ని పటిష్టంచేసి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేసేందుకు జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అనుబంధ సంఘాల ప్రతినిధులు , కార్మికులు పాల్గొనాలని కోరారు.తాడేపల్లిగూడెం ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్,రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దువ్వా శ్రీను మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్ళుగా నిర్వీర్యం చేసిందని, కార్మికుల క్లెయిమ్ లను పరిష్కారం చేయడం లేదని అన్నారు. దీనిపై తమ యూనియన్ చేస్తున్న పోరాటం కొనసాగుతుందని అన్నారు. తణుకులో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఏరియా కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా వెల్ఫేర్ బోర్డు ద్వారా అందాల్సిన సేవలు నిలిచిపోయాయని , కార్మికులు ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని అన్నారు. ఇప్పటికైనా వెల్ఫేర్ బోర్డు క్లయిములను పరిష్కారం చేయని పక్షంలో కార్మికులు రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు.భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కోశాధికారి మెండెం జేమ్స్, ఏరియా కార్యదర్శి అత్తిలి బాబీ, తదితరులు మాట్లాడుతూ మార్చ్ 15 న తణుకు లోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరగనున్న సంఘం జిల్లా 6 వ మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అంకం భాస్కరరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , దూలం ఆనంద్, కోడె సాయి బాలాజీ, దెయ్యం కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెండేకల్ ఆర్.ఎస్కు ఎమ్మెల్యే శ్రీదేవి రాక



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ ఆర్.ఎస్ గ్రామానికి పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి మంగళవారం రోజున వస్తున్నట్లు మండల కన్వీనర్ జిట్టా నాగేష్,మండల సచివాలయాల కన్వీనర్ శభాష్ పురం హనుమంతు లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం రోజున పెండేకల్ ఆర్.ఎస్ లో సాయంత్రం మూడు గంటలకు వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని వారు తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ చేయూతను లబ్ధిదారులకు అందజేస్తారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు,వైయస్సార్ చేయూత లబ్ధిదారులు హాజరై చేయూత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ

బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.' అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉంది.' అని భట్టి పేర్కొన్నారు.

### రామయ్యను కేసీఆర్ మోసం చేశారు

అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని స్పష్టం చేశారు.

### మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ

తాము గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఎవరూ మిగలరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఇవి కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని చేసినా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నెరవేర్చలేదని.. కేసీఆర్ ను ఖమ్మం జిల్లా ప్రజలు ఏనాడూ నమ్మలేదని వ్యాఖ్యానించారు. ఎన్నికలు జరిగిన ప్రతీ సారి ఖమ్మం జిల్లాలో హస్తం పార్టీ అద్భుతమైన విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చింది పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. '18 ఏళ్లుగా ఖమ్మం జిల్లా ప్రజలు కాంగ్రెస్ కు అండగా నిలబడి గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నాతో రక్తసంబంధం లేకపోయినా పార్టీ గెలుపు కోసం మీ రక్తాన్ని చెమటగా మార్చి పని చేశారు. జిల్లాలో మొత్తం 10 సీట్లలో 9 స్థానాల్లో గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు. భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో ఖమ్మం నుంచే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాం. ఈ ఇళ్లు పేదలకు దేవాలయాలు. వీటి నిర్మాణానికి రూ.22,500 కోట్లు కేటాయించాం. గత ప్రభుత్వంలో కేసీఆర్ హామీలను అమలు చేయకుండా మోసం చేశారు. అందుకే ఖమ్మం ప్రజలు బీఆర్ఎస్ ను 100 మీటర్ల గోతిలో పాతిపెట్టారు. ఇచ్చిన మాట తప్పని నాయకురాలు సోనియాగాంధీ. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీ తలుపు తట్టండి.. సోనియమ్మ మాటను ప్రతీ ఇంటికి చేరవేయండి.' అని సీఎం పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్ - బిల్లా రంగా సమితి

ఇందిరమ్మ రాజ్యంలో రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. 'పదేళ్లలో ఎవరికైనా కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారా.? మంచి చేస్తుంటే ఓర్వలేక తండ్రీ కొడుకులు, మామా అల్లుళ్లు, తండ్రీ కూతురు శాపనార్థాలు పెడుతున్నారు. 90 రోజుల్లోనే గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తున్నాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులకు భరోసా కల్పించాం. బీఆరెఎస్ అంటేనే బిల్లా రంగా సమితి. ప్రాజెక్టుల పేరుతో రూ.వేల కోట్లు కొల్లగొట్టి ఖమ్మం జిల్లాకు తాగు నీరు లేని పరిస్థితి తీసుకొచ్చారు.' అంటూ రేవంత్ మండిపడ్డారు.

### అభ్యర్థులను ఎందుకు ప్రకటించలేదు.?

బీజేపీ ప్రకటించిన 9 సీట్లలో బీఆరెఎస్ తమ అభ్యర్థులను ప్రకటించడంలేదని బీఆర్ఎస్ ప్రకటించిన 4 సీట్లలో బీజేపీ అభ్యర్థులను ప్రకటించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటప్పుడే వీరి మధ్య అవగాహన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుని కాంగ్రెస్ పై కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. 'మేం రాజనీతిని పాటించాలనుకుంటున్నాం. కానీ మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకుంటామనుకోకండి. మాకు లోతు తెలుసు ఎత్తు తెలుసు. మా కార్యకర్తలు చేసే చప్పుడుకు మీ గుండెలు అదురుతాయ్. ఎవ్వడు అడ్డు వచ్చినా తొక్కుకుంటూ పోతం. మహబూబాబాద్ ఎంపీగా బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించండి.' అని రేవంత్ పిలుపునిచ్చారు.

# అమల్లోకి పౌరసత్వ సవరణ చట్టం

విధివిధానాలు మాత్రం ఇప్పటివరకు కేంద్రం రూపొందించలేదు. తాజాగా ఈ సీఏఏను అమల్లోకి తీసుకువస్తున్నట్లు ప్రకటన చేయడం సంచలనంగా మారింది. 2014 కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడం కోసమే ఈ పౌరసత్వ సవరణ చట్టం ప్రధాన ఉద్దేశం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనుల, బౌద్దులు, పార్శీలు 2014 కంటే ముందు భారత్‌కు వలస వచ్చిన వారికి మన దేశ పౌరసత్వం కల్పించనున్నారు.అయితే 1955 లో వచ్చిన పౌరసత్వ చట్టానికి సవరణలు చేస్తూ 2019 లో ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్రం తీసుకువచ్చింది. 1955 చట్టంలో తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలో విదేశాల నుంచి వలస వచ్చిన ముస్లింలను మినహాయించడం తీవ్ర వివాదానికి కారణం అయింది. దీంతో 2019 లో తీసుకువచ్చిన ఈ పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. దీంతో దేశంలోని కొన్ని బీజేపీయేతర రాష్ట్రాలు సీఏఏను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో తమ రాష్ట్రాల్లో ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేయమని తేల్చి చెప్పాయి.పాక్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ముస్లిమేతర పౌరులకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా లేక వాటి గడువు ముగిసినా వారు భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అని ఈ చట్టం చెబుతోంది. వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే భారత పౌరసత్వం అందిస్తారు. ఈ సీఏఏ బిల్లును ముందుగా 2016 లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. దీంతో అప్పుడు ఎన్డీఏలో ఉన్న బీజేపీ మిత్రపక్షమైన అసోం గణపరిషత్ పార్టీ సహా వివిధ పార్టీలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి.2014 డిసెంబర్ 31 వ తేదీ లోపు భారత్‌కు వలస వచ్చిన మతపరమైన మైనారిటీలకు ఆరేళ్లలోపు పౌరసత్వం క ల్పిస్తారు. అయితే వలసదారులు భారత్‌లో కనీసం 11 ఏళ్లు నివసించాలన్న నిబంధనను కాస్త సడలించి దాన్ని ఐదేళ్లకు తగ్గించారు. అయితే విదేశాల నుంచి వలస వచ్చిన వారికి పౌరసత్వం ఇచ్చేందుకు ఇలా మతాన్ని ప్రాతిపదికగా తీసుకోనుండటం మన దేశంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.ఇకఈసీఏఏపరిధిలోముస్లింలను చేర్చకపోవడమేఅత్యంత వివాదాస్పదంగా మారింది.

# కనిపించిన నెలవంక

ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల సీఎంలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, క్రమశిక్షణ పాటిస్తారని, పేదలకు దానధర్మాలు చేస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుంది. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి. ఈ మాసంలో క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని పెంపొందిస్తాయి. మానవ సేవ చేయాలనే సందేశాన్ని రంజాన్ పండుగ సమస్త మానవాళికి అందిస్తుంది. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది.' అని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా ముస్లిం సోదరులకు ఏపీ సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నియమ నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరిస్తారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప పండుగ రంజాన్. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని రంజాన్ మాసం గొప్ప సందేశం ఇస్తుంది. ఈ మాసంలో ముస్లింలు తన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానధర్మాల ద్వారా ఖర్చు చేస్తారు. ముస్లింలకు అల్లాహ్ దీవెనలు లభించాలని కోరుకుంటున్నా.' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్

కొనసాగుతారని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు తెలిసింది. శాసనసభ ఎన్నికల ఫలితాల పరంగా చూస్తే పార్టీకి మెజార్టీ ఉందని, లోక్‌సభ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధిస్తుందని నేతలతో కేసీఆర్ ధీమా వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే, కొంత మంది నేతలు పార్టీ మారవచ్చని, ఆ ప్రభావం పార్టీపై ఉండబోదని కేసీఆర్ అన్నట్లు తెలిసింది. చేవెళ్ల ఎంపీ స్థానం నుంచి కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వానికి నేతలు మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఈ సమావేశానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తోపాటు ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి, మెతుకు ఆనంద్, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్, సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు. కాగా, ఇప్పటికే పలువురు అభ్యర్థులను కేసీఆర్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామ నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత బరిలో దిగనున్నారు.

# నిషేధిత భూములకు కేరాఫ్ కేటీఆర్ కుటుంబం

పేర్లను ఇందులో రిజిష్టర్ చేయించుకోలేకపోతున్నారే ఆరోపణలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వస్తే దీన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా దర్బార్‌లోనూ దీనికి ఫిర్యాదులు భారీగా అందాయి. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ పనితీరుపై సీఎం రేవంత్ సమీక్షించారు. ఇప్పటి వరకు ధరణి పోర్టల్‌పై అందిన సమస్యలను క్రోడీకరించి వాటిని త్వరగా పరిష్కరించాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి.. దీని కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అనేక అంశాలను పరిశీలించిన తరువాత ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కమిటీ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేటీఆర్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# మిషన్ దివ్యాస్త్ర సక్సెస్

దూరంలో ఉన్న లక్ష్యాలను మరింత ఖచ్చితత్వంతో చేరుకుంటుందని డీఆర్‌డీఓ అధికారులు స్పష్టం చేశారు. ఇది మన దేశానికి అందుబాటులోకి రావడంతో భారత రక్షణ, ఆయుధ వ్యవస్థ మరింత బలోపేతంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా స్పందించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ అధికారులకు ప్రధాని మోదీ.. అభినందనలు తెలియజేశారు. అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించడం భారతదేశం రక్షణ సంసిద్ధత, వ్యూహాత్మక సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక మైలురాయి అని మోదీ కొనియాడారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను చూసి గర్విస్తున్నామని మోదీ ట్వీట్ చేశారు.ఈ మిషన్ దివ్యాస్త్రను 'మల్టిపుల్ ఇండిపెండెంట్ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్' టెక్నాలజీతో అభివృద్ధి చేశారు. ఈ మిషన్ దివ్యాస్త్రలోని ఒకే మిస్సైల్ సాయంతో అనేక వార్‌హెడ్లను వేర్వేరు లక్ష్యాలపై ఒకేసారి ప్రయోగించవచ్చని డీఆర్‌డీఓ అధికారులు వివరించారు. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అయిన అగ్ని-5కి 5 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను కూడా ఛేదించే సామర్థ్యం ఉంటుంది. మన పొరుగున ఉన్న చైనా వద్ద డాంగ్‌ఫెంగ్-41 వంటి మిస్సైల్స్ ఉన్నాయి. డాంగ్ ఫెంగ్ మిస్సైల్స్ 12 వేల కిలోమీటర్ల నుంచి 15 వేల కిలోమీటర్ల వరకు ఉన్న లక్ష్యాలను ఛేదించగలవు. వాటిని దృష్టిలో ఉంచుకుని భారత్ ఈ అగ్ని-5 క్షిపణిని రూపొందించింది. అగ్ని-1 నుంచి అగ్ని-4 రకం వరకు ఉన్న మిస్సైల్స్ అన్నీ 700 కిలోమీటర్ల నుంచి 3500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను చేరుకుంటాయి. అవి ఇప్పటికే మన సైనిక బలగాల అందుబాటులో ఉన్నాయి. ఈ మిషన్ దివ్యాస్త్ర అతిపెద్ద అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అని తెలుస్తోంది. అయితే ఈ టెక్నాలజీ కలిగిన దేశాలు ప్రపంచంలో చాలా తక్కువ సంఖ్యలో ఉండగా ఆ దేశాల సరసన ప్రస్తుతం భారత్ చేరింది.

# దేవుడి సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టికి అవమానం

స్టూల్స్ పై కూర్చోగా భట్టి విక్రమార్క కింద కూర్చోవడంపై ప్రతిపక్ష నేతలు అభ్యంతరం తెలిపారు. ఈ ఫోటోను ట్విట్టర్ లో షేర్ చేసిన బీఎస్పీ తెలంగాణ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దేవుడి సాక్షిగా డిప్యూటీ సీఎంకు అవమానం జరిగిందని అన్నారు. దళితులకు అవమానాలు లేని పోరాటం కోసమే బీఎస్పీ పోరాటం చేస్తుందన్నారు.యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రెడ్డి నాయకుల దగ్గర ఓ ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారు. రేవంత్ రెడ్డి సతీమణిని పైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను క్రింద కూర్చోబెట్టారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి ఎక్కడ చెప్పుకోవాలి ఎవరికి చెప్పుకోవాలి.? కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన భట్టినే అవమానించారు. యావత్ దళిత జాతిని ఈరోజు అవమానించారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి బట్టి విక్రమార్క ఫోటో పక్కన పెడుతున్నారు. ప్రభుత్వ యాడ్స్ లో భట్టి ఫోటోను పక్కన పెట్టారు. ఎస్సీలకు డిప్యూటీ సీఎం, మంత్రి పదవి ఇచ్చి పెద్దపీట వేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. దళితులు, బీసీ మంత్రులు, ఉప ముఖ్యమంత్రులను వాళ్ల కాళ్ల దగ్గర కూర్చోబెట్టుకుంటున్న నయా దేశ్ ముఖ్ సీఎం రేవంత్ రెడ్డి పాలనను ఎండగట్టాలి. విసునూరి రామచంద్రారెడ్డి, ఎర్రపహడ్ ప్రతాప్ రెడ్డి లాంటి వాడు రేవంత్ రెడ్డి. భట్టి విక్రమార్కకు జరిగిన అవమానంపై కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ స్పందించాలి. ఎస్సీ అయిన మల్లికార్జున్ ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. భట్టికి జరిగిన అవమానంపై స్పందించాలి. దీనిపై సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి. ఇలాంటివి భవిష్యత్ లో జరగకుండా చూడాలి.' అని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.అటు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఈ ఘటనపై స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళా మంత్రిని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అవమానించారని విచారం వ్యక్తం చేశారు. సీఎం దీనిపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# టికెట్ల సర్దుబాటులో టీడీపీ, జనసేన, బీజేపీ

మనోహర్ హాజరయ్యారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో పాటు మరికొందరు టీడీపీ ఎమ్మెల్యేలు కూడా భేటీలో ఉన్నారు. అయితే ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇప్పటికే మూడు పార్టీల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. జనసేన, బీజేపీకి 30 ఎమ్మెల్యే, 8 ఎంపీ సీట్లు కేటాయించినట్లు సమాచారం. లెక్కలపై క్లారిటీ వచ్చినప్పటికీ ఎవరు ఎక్కడ పోటీ చేయాలనే దానిపైనా ప్రధానంగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఇప్పటికే టీడీపీ 94, జనసేన ఆరుచోట్లా అభ్యర్థులను ప్రకటించాయి.

తాజాగా బీజేపీ వచ్చి చేరటంతో ఆ పార్టీ ఎక్కడ పోటీ చేస్తుందనేదీ ఆసక్తికరంగా మారింది. పొత్తులో భాగంగా ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థుల స్థానాల్లో మార్పులు చేయాల్సి వస్తుందా దానిపై కీలక నేతలు చర్చిస్తున్నారు. సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుంటూ కూటమి తరుపున అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో మూడు పార్టీలు ఆలోచనలు చేస్తున్నాయి. అయితే వైసీపీ నుంచి మైనారిటీలు బరిలోఉన్న స్థానాలలో తాము పోటీ చేస్తామని బీజేపీ చెప్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కదిరి, పి. గన్నవరం, శ్రీకాళహస్తి, మదనపల్లె స్థానాలు కీలకంగా మారాయి. అయితే చంద్రబాబు ఇంట్లో జరుగుతున్న ఇంతటి కీలక భేటీకి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరి గైర్హాజరయ్యారు. బీజేపీ నుంచి గజేంద్ర సింగ్ షెకావత్, బైజయంత్ హండా హాజరయ్యారు. అయితే పురంధేశ్వరి ఎందుకు హాజరుకాలేదనే దానిపై బీజేపీ నుంచి క్లారిటీ లేదు. ఇతరత్రా కార్యక్రమాలు ఉండటంతో రాలేకపోయారా లేదా మరేదైనా కారణం ఉందా అని రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. మరోవైపు పొత్తులు, సీట్లపై తన అభిప్రాయాన్ని పురంధేశ్వరి ఇప్పటికే బీజేపీ పెద్దలకు చేరవేశారు.

ఆదివారం నోవాటెల్‌లో జరిగిన భేటీలో గజేంద్రసింగ్ షెకావత్‌కు పురంధేశ్వరి తన అభిప్రాయాలను, ప్రతిపాదనలను వివరించారు. సీట్ల సర్దుబాటుపై హైకమాండ్‌తో తుది నిర్ణయం అంటున్న పురంధేశ్వరి అందువల్లే భేటీకి హాజరుకాలేదని మరో వాదన వినిపిస్తోంది.

# జగన్ మేనిఫెస్టో గేమ్ ఛేంజర్?

చేయగలిగినవే తాను చెబుతానని చెప్పనివి కూడా చేస్తానని స్పష్టం చేసారు. తాను అమలు చేస్తున్న సంక్షేమ నిర్ణయాల్లో కొన్నింటిని ఎవరూ టచ్ చేయలేరని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ప్రకటించిన తాజా హామీలతో పాటుగా సూపర్ సిక్స్ అమలు చేయాలంటే ఎంత ఖర్చు అయ్యేదీ వివరించారు. చంద్రబాబు ఏం చెప్పినా అమలు చేయరని జగన్ ప్రజలకు వివరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

### సంక్షేమ బావుటా

సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో మరోసారి సంక్షేమ బావుటా ఎగురవేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఏపీలో మళ్లీ అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవడానికి మేనిఫెస్టోలో సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేసేలా తయారుచేస్తున్నారు. వైసీపీ ప్రధాన ఓట్ బ్యాంక్ గా ఉన్న మహిళలకు లబ్ది చేకూరేలా నిర్ణయాలు ఉండనున్నాయి. రైతు భరోసా నిధులను రూ 20 వేల వరకు పెంచే అవకాశం ఉంది. ప్రస్తుతం ఒక పిల్ల లేదా పిల్లవాడికే అమలు చేస్తున్న అమ్మఒడి ఇక నుంచి ఇద్దరికి అమలు చేసేలా ప్రకటన ఉంటుందని సమాచారం. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ 2 వేల నుంచి రూ 3 వేలకు పెంచారు. ఈ సారి అధికారంలోకి వస్తే రూ 3 వేల నుంచి రూ 4 వేలకు పెంచేలా హామీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

### కొత్త హామీలతో

ఇక, డ్వాక్రా మహిళలకు జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో రుణ మాఫీ అమలు చేసారు. ఈ సారి మహిళలకు మరింత మేలు జరిగేలా ప్రతీ ఏటా ఆర్థిక ప్రోత్సాహకాలను ప్రకటిస్తారని పార్టీలో చర్చ జరుగుతోంది. ఇక గ్యాస్ సిలిండర్ల పైన సబ్సిడీ గురించి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రైతు రుణ మాఫీ ప్రకటన చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, రుణమాఫీ ఎంత మేర ప్రకటిస్తారు అందుకు జగన్ సిద్దంగా ఉన్నారా లేరా అనేది స్పష్టత రావాల్సి ఉంది. 2019 ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టో 99 శాతం అమలు చేసామని చెబుతున్న జగన్ తాము హామీ ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 17 నుంచి జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభం వేళ ఈ మేనిఫెస్టో ప్రకటించే అవకాశం ఉంది.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నేటి నుంచి ఉపవాస దీక్షలు



**కమాన్ పూర్** ముస్లింల పవిత్ర మాసం రంజాన్ మార్చి 12 మంగళవారం నుండి నుండి రోజా (ఉపవాస దీక్షలు ) ప్రారంభం కానున్నాయి. రంజాన్ పండగ ప్రాముఖ్యత ఏంటి..? ముస్లింలు ఎలా జరుపుకుంటారు. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామియ కేలండర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం 'ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

**సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు...** ఉపవాస దీక్షలు రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహారీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది.

**ఇఫ్తార్ విందులు, సుర్మా ఇఫ్తార్ విందులు :** ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న వారు ఉపవాసదీక్ష ఉప్పుతో కూడా విరమించే అనుమతిఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్‌ను తయారు చేసుకుని తింటారు. వీటికి సంబంధిన ప్రత్యేక హోటళ్ళు కూడా ఉంటాయి.

**'సుర్మా'తో కళ్లకు కొత్త అందం :** కళ్లకు 'సుర్మా' పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నత్ గానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ సదా సుర్మా పెట్టుకునేవారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ముస్లింలు అందమైన భరిణెల్లో వీటిని దాచుకొని ఇంటికి వచ్చిన అతిథులకు అత్తరుతో పాటు కళ్లకు పెట్టు కోవడానికి కూడా ఇవ్వడం సంప్రదాయం. ప్రతి నమాజుకు ముందు సంప్రదాయం ప్రకారం ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు, ఇది కళ్ళకు మేలుచేస్తుంది.

**నమాజ్ విశిష్టత** ప్రతి మాసంలోను శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్ కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు, ఆత్మీయులకు తినిపిస్తారు. నేటితో వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

**దానధర్మాలు ఎందుకు చేస్తారు..?** ఖురాన్ సిద్దాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తారు, పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలినవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది. రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం ,భక్తి భావాన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబిస్తారు. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో ఈ రంజాన్ 'రోజా' ఉపవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలి అని సూచించారు, మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో 'రోజా' ఉపవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి, లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది.

# రాజన్న సన్నిధీలో కానరాని భోజన సదుపాయం

**సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శాశ్వత కళ్యాణం, నిత్య కళ్యాణాలు చేసుకున్న భక్తులకు సరైన భోజన సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ అధికారులు చెబుతున్నా అది ఆచరణలో సాధ్యం కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వేములవాడ రాజన్న సన్నిధిలో ఐదు వేల రూపాయలు చెల్లిస్తే 10 సంవత్సరాల పాటు శాశ్వత కళ్యాణం చేసుకుని సదుపాయం కల్పించింది. అలాగే 1500 రూపాయలు చెల్లించిన భక్తులకు నిత్యకళ్యాణం చేసుకోవచ్చు. వీరికి దేవాలయం తరపున ఐదుగురికి అన్నదానం కల్పిస్తుంది. వీరి కోసం నిత్య అన్నదాన కొరకు అన్న సత్రం పైన 20లక్షల రూపాయలతో రేకుల షెడ్డు, టేబుల్స్, ఆహార పదార్థాలు పైకి తీసుకురావడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. సత్రంలో భోజనం చేసే వారికి మినరల్ వాటర్ ప్లాంట్ ను సైతం ఏర్పరచినా వినియోగంలోకి చేయకపోవడంతో తుప్పు పట్టి ఉండడంతో భక్తులకు బోరు బావి నీళ్ళు తాగుతున్నారు. ఈ నిర్మాణాలు రెండు సంవత్సరాల కిందట పూర్తయిన కూడా నేటికీ అమలుకు నోచుకోక పోవడంతో షెడ్ పూర్తిగా ధ్వంసమైంది. దేవాలయంలో కళ్యాణం చేసుకున్న భక్తులు ఎంతో పవిత్రంగా భోజనాలు చేద్దామనుకునే వారికి నిరాశే ఎదురవుతుంది. ఇప్పటికైనా ఆలయ అధికారులు వెంటనే కళ్యాణాలు చేసుకున్న భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలం లోనే భోజన సదుపాయం కల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## భార్య కాపురానికి రావడం లేదని

# భర్త ఆత్మహత్య

**రంగారెడ్డి** : భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్యచేసుకున్న ఘటన శాస్త్రిపురం రిజ్వాన్ కాలనీ లో జరిగింది. గేటుకు తాడుతో ఉరి వేసుకొని మహ్మద్ నజీర్ బలవన్మరణంకు పాల్పడ్డాడు. గత సంవత్సరం నుండి భార్య భర్తల మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో భర్త తీవ్ర మనస్తాపం చెంది తనువు చాలించాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు. చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు

## అవార్డు కోసం వచ్చిన
# శునకం




అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ఓ శునకం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీని గురించే ప్రస్తావన. ఆస్కార్ కోసం వివిధ విభాగాల్లో పోటీపడిన చిత్రాల్లో 'అనాటమీ ఆఫ్ ఎ ఫాల్' ఒకటి. బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే కేటగిరీలో ఇది అవార్డును సొంతం చేసుకుంది. ఈ సినిమాలో నటించిన మెస్సీ అనే శునకం కూడా అవార్డుల ప్రదానోత్సవానికి వచ్చింది. అంతేకాదు అవార్డులు అందుకున్న వారిని ప్రోత్సహిస్తూ చప్పట్లు కూడా కొట్టింది. దాంతో ఈ ఏడాది వేడుకలో ఇదే స్పెషల్ అని అక్కడికి వచ్చిన ప్రముఖులందరూ దానితో సెల్ఫీలు దిగారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా నెటిజన్లు దీనిపై ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. 'దీనికి ఇప్పుడే ఆస్కార్ ఇవ్వండి' అని ఒకరు కామెంట్ పెట్టగా.. 'మెస్సీ ది డాగ్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు తీసుకోడానికి సిద్ధంగా ఉంది' అని మరొకరు పోస్ట్ పెట్టారు. 'ఈ ఏడాది వేడుకల్లో దీని చప్పట్లు బెస్ట్ మూమెంట్' అని ఇంకొకరు స్పందించారు. ఆ పోస్టులు మీరూ చూసేయండి.

## జపాన్ యానిమేటర్‌కు
# ఆస్కార్
### - 20 ఏళ్ల తరవాత
### మరోమారు అవార్డు



జపాన్ ప్రఖ్యాత యానిమేటర్ హయావో మియాజాకి ఈ ఏడాది ఆస్కార్ అందుకున్నాడు. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి వర్క్ చేసినందుకు ఆయన్ను ఆ అవార్డు వరించింది. అయితే దాదాపు 20 ఏళ్ల బ్రేక్ తర్వాత హయావో రెండోసారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. 2003లో తొలిసారి అతను తన ఖాతాలో ఆస్కార్ వేసుకున్నాడు. స్పిరిటెడ్ అవే చిత్రానికి ఆ అవార్డు దక్కింది. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని సెమీ ఆటోబయోగ్రఫీ తరహాలో తీశారు. ఆస్కార్స్‌లో బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ క్యాటగిరీలో అది అవార్డును ఎగురేసుకుపోయింది. యానిమేషన్ హౌజ్ స్టూడియో గిబ్లి వ్యవస్థాపకుడు ఈయనే. 2014లో హయావో గౌరవ ఆస్కార్‌ను కూడా అందుకున్నారు. కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో ప్రత్యేక శైలితో హయావో ఆకట్టుకున్నాడు. గడిచిన దశాబ్దంలో తాను పనిచేయడం సంతోషకరంగా ఉందన్నాడు. 83 ఏళ్ల జపాన్ యానిమేటర్ హయావో మియాజాకి తీసిన ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి గ్లోడెన్ గ్లోబ్ అవార్డు కూడా దక్కింది. డిస్నీ తీసిన ఎలిమెంటల్, స్పైడర్ మ్యాన్ ఎక్రాస్ ద స్పైడర్ వర్స్ చిత్రాలను బీట్ చేసిందా సినిమా. ఓ చిన్న పిల్లోడు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తల్లికి దూరమైన తర్వాత ఓ బాతు లాంటి పక్షికి దగ్గరవుతాడు. ఆ కథాంశంతోనే బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని తీశారు.


## పుష్ప-2 సినిమా కోసం
# విశాఖకు అల్లు అర్జున్
### - భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు



అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్ కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.

# ఓటీటీలో ఆస్కార్ సినిమాలు







సినీ ప్రియులకు పండగ రోజు. వారి అభిమాన చిత్రాలు ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకున్నరోజు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సారి కూడా లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ ఈ వేడుకకు వేదికగా మారింది. దీంతో ఆస్కార్ అవార్డులు గెలిచిన చిత్రాలు.. ఇప్పుడు ఏ ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతున్నాయో తెలుసుకునే పనిలో పడ్డారు సినీ ప్రియులు.

ఓపెన్‌హైమర్: జియో సినిమా (మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది) పూర్ థింగ్స్: డిస్నీహాట్ స్టార్ ది హోల్డోవర్స్: అమెజాన్ ప్రైమ్ అమెరికన్ ఫిక్షన్: అమెజాన్ ప్రైమ్ వీడియో అనాటమీ ఆఫ్ ఎ ఫాల్: అమెజాన్ ప్రైమ్

## ఆస్కార్ వేదికపై ఆర్‌ఆర్‌ఆర్
# మరోమారు మెరుపులు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆర్‌ఆర్‌ఆర్' ఈ ఏడాది ఆస్కార్ వేదికపైన మరోసారి మెరిసింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్ వేదికగా ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. ఇందులో మరోసారి 'ఆర్‌ఆర్‌ఆర్' దృశ్యాలు కనిపించాయి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ఆర్‌ఆర్‌ఆర్' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్‌లో ట్రెండింగ్‌లోకి వచ్చింది.గతేడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 'నాటునాటు' పాట ఆస్కార్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కోట్ల మంది భారతీయుల కలను నిజం చేసిన ఆ పాటలోని స్టెప్స్ తాజాగా జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలోనూ కనిపించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డును ప్రకటించే క్రమంలో తెరపై 'నాటునాటు' పాటను ప్రదర్శించారు. అలాగే ఇప్పటి వరకు సినిమాల్లో వచ్చిన బెస్ట్ స్టంట్స్‌కు సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై చూపించారు. ఇందులోనూ 'ఆర్‌ఆర్‌ఆర్'లోని రెండు యాక్షన్ షాట్స్‌ను చూపడం విశేషం. దీనికి సంబంధించిన వీడియోలను 'ఆర్‌ఆర్‌ఆర్' తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. దీంతో సినీప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'ప్రపంచం ఇంకా నాటునాటు ఫీవర్ నుంచి బయటకు రాలేకపోతోంది' అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ఏడాది బెస్ట్ ఒరిజినల్ సాంగ్ అవార్డు 'బార్బీ' చిత్రంలోని 'వాట్ వాస్ ఐ మేడ్ ఫర్' అనే పాటకు వచ్చింది. ఈసారి ఆస్కార్‌లో క్రిస్టఫర్ నోలన్ తెరకెక్కించిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్‌హైమర్' హవా కొనసాగింది. ఉత్తమ చిత్రంతో సహా మొత్తం ఏడు కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది



## సలార్ -2 షూటింగ్
# త్వరలోనే...




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ఎ÷-లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు

అభిమానులు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.

# ఎక్సైజ్ శాఖ వ్యాపారులతో సిండికేట్ కుదిరించుకుందా.?

- 5 షాపులకు గాను మూడు కౌంటర్లో మద్యం విక్రయాలు
- ముందు కౌంటర్లో ఒక రేటు వెనక కౌంటర్లో ఒక రేటు
- ఇంకా బెల్ట్ షాపులు కొనసాగుతున్న వైనం
- బెల్ట్ షాపులు తొలగిస్తామన్న మాటలు ఉత్తిత్తివేనా
- రాష్ట్రంలో ఇంకా కొనసాగుతున్న బెల్ట్ షాపుల మాఫియా







**పాలేరు /తిరుమలాయపాలెం( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో రిజర్వేషన్ ప్రాతిపదికన మద్యం వ్యాపారులు లాటరీ పద్ధతిలో వైన్ షాపులను పొందిన వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి పేదవాడి కాయ కష్టాన్ని దోచేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 40 గ్రామ పంచాయతీలు ఉండగా అప్పటి ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన మొత్తం ఐదు వైన్ షాపులను మంజూరు చేసింది అప్పటి ఎక్సైజ్ అధికారులతో కుదిరించుకున్న ఒప్పందంతో మద్యం వ్యాపారులు ఐదు షాపులకు గాను మూడు షాపుల్లో కౌంటర్లు తెరిచి మద్యాన్ని బెల్ట్ షాపులకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలాయపాలెం పిండిప్రోలు దమ్మాయిగూడెం గ్రామాల్లో మూడు షాపులు ఉంటే సరిపోతుంది కానీ మిగతా రెండు షాపులు కూడా దమ్మాయిగూడం తిరుమలాయపాలెం షాపులలో కౌంటర్లు తెరిచి బెల్ట్ షాపులకు మద్యాన్ని విక్రయిస్తూ దళారికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండల ప్రజా ప్రతినిధులు మండల కేంద్రానికి సుమారు 40 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకరవాయి బచ్చోడు సుబ్లేడు మాదిరిపురం గ్రామాలలో వైన్ షాపులు ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవించిన మద్యం వ్యాపారులతో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కై అధిక రేట్లకు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఉన్న వైన్ షాపుల్లో కూడా ముందుగా కౌంటర్లో మద్యం ప్రియులు అడిగిన మద్యం దొరక్కుండా ఎనక కౌంటర్లో బెల్ట్ షాపులకు వారు కోరిన మద్యాన్ని విక్రయిస్తూ బెల్ట్ షాపు వారు కొనుగోలు చేసిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో మద్యాన్ని మందుబాబులు విక్రయించేలాగా ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రోత్సహిస్తున్నారా.? బెల్ట్ షాపుల్లో ప్రతి కోటర్ బీరు పై 30 రూపాయలు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేట్ కి విక్రయిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు గుడికి బడికి అతి దగ్గరలో ఏర్పాటు చేసుకొని మద్యాన్ని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచుతున్నారు. సుప్రీంకోర్టు ఉత్తరాలను ఎక్సైజ్ శాఖ మరిచింది ప్రధాన రహదారి కి సుమారు 500 మీటర్ల దూరంలో ఉండవలసిన మద్యం బెల్ట్ షాపుల రూపంలో ప్రధాన రాష్ట్రీయ రహదారి వెంబడి దర్శనమిస్తున్నాయి విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యాన్ని వాహనదారులు బెల్ట్ షాపులలో మధ్యాన్ని సేవించి ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామంలో నైన్త్ క్లాస్ విద్యార్థి నుంచి పండు ముసలి వరకు ఎప్పుడంటే అప్పుడు కొనుక్కొని మద్యానికి బానిస అవుతున్నారు. రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులను అరికడతామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది కానీ ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారులతో సిండికేట్ కుదిరించుకొని బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులను అరికట్టాలని మూడు కౌంటర్ లో ఉన్న ఐదు శాఖలను మిగతా గ్రామాలకు తరలించాలని స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# ఖాళీ జాగా.. అది నాదే

- భద్రాచల భూ బకాసుర
- ఖబ్జా 'నాయుడి ' ఖహానీలు
- కన్ను పడితే ఖతమే
- కోట్ల రూపాయల భూమి కొట్టేసే
- ప్రభుత్వ భూములకు పట్టాలా
- కొనారా కు భూమంటే అపారమైన భక్తి, అందుకే అంత రక్తి




త్వరలో సంచలన భూ ఖబ్జా కథ...

# పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం: మంత్రి సీతక్క



**భద్రాచలం( ప్రశ్న న్యూస్) :** భద్రాచలంలో ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, ఆయన కొడుకు, కూతురు ఫాంహౌస్ లు కట్టుకున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. అదేవిధంగా.. భద్రాచలం దేవస్థానంను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మీరందరూ మంచి మెజారిటీతో బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎప్పుడు పేదల పక్షం.. పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రతి గారంటీని పేదలకు అందిస్తామని తెలిపారు. గతంలో ఆర్టీసీ రెట్లు పెంచితే.. కాంగ్రెస్ మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని పేర్కొన్నారు. శ్రీరామ చంద్రుడు ఆలయం వద్ద చెబుతున్నాం%ా% హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. సాక్షాత్తు భద్రాద్రి రాముడి సమక్షంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. మొందికుంట ప్రాజెక్ట్, పాలెం వాగు ప్రాజెక్ట్, పగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు.. సీతారామ ద్వారా జిల్లా మొత్తం నీళ్ళు ఇచ్చే ప్రక్రియ చేపడుతామన్నారు. అంతేకాకుండా.. కరకట్టను పూర్తి చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన అప్పులున్నప్పటికి అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇస్తామని అన్నారు. ఆనాడు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య ఇచ్చిన విధంగా భట్టి ఇవ్వాలని కోరుతున్నాం.. మీ ముందు శభాష్ అనిపించుకుంటాం.. తప్పు ఛీ ఛీ అనిపించుకోమన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల పథకం అమలు అవుతుందని తెలిపారు. రాముల వారికి ఇస్తానన్న వంద కోట్లు కూడా ఇవ్వకుండ కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. ఇది చేతల ప్రభుత్వం.. గతంలో పింక్ షర్ట్ లు తీసుకున్న వారికే పథకాలు వచ్చాయని పేర్కొన్నారు. ఇప్పుడు ఏ పథకం అలా ఉండదని మంత్రి పొంగులేటి తెలిపారు.

# కేటీఆర్ వదిలిన బాణమా.? బొంతు రామ్మోహన్

- కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ కోవర్టులు - కాంగ్రెస్ పార్టీని కూల్చే దిశగా  కోవర్టులతో మాస్టర్ ప్లాన్ నా.?
- కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ నేతలను పంపుతున్నది ఎవరు.?
- సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బొంతు లేకుంటే కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి లేడా.?
- కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఏ ఆలోచనతో ఉన్నారో చూడాలి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని సికింద్రాబాద్ పార్లమెంటు బరిలో నిలవాలన్న ఆశతో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడే తప్ప కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలని, నాయకుల్ని ఇప్పటివరకు కలిసిన దాఖలా లేవని నాయకులు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన బొంతు రామ్మోహన్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానాన్ని కోరనున్నారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, గ్రేటర్ మేయర్ గా ఉన్నప్పుడు అధికార బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అధికారులతో కలిసి ఎన్నో ల్యాండ్ సెటిల్మెంట్లు చేశారన్న అనేక ఆరోపణలు ఉన్నాయి.కేటీఆర్ అండదండలతో బొంతు రామ్మోహన్ ఎన్నో సెటిల్మెంట్లు చేశాడని, కొన్ని అతనిపై ఎఫ్ ఐ ఆర్ కూడా అయ్యాయని, అధికార పార్టీలో ఉంటే కేసుల జోలికి ఎవరు పోరని తాను సేఫ్ జోన్ లో ఉండొచ్చని, అధికారం కూలిపోయాక రెండు నెలల లోపే బాస్ కేటీఆర్ అనుమతితో కాంగ్రెస్ పార్టీలో చేరాడు అంటే పార్టీపై ఉన్న మక్కువ నా లేక కేసులపై ఉన్న భయమా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.అధికార పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను నోటికొచ్చినట్టు మాట్లాడిన గ్రేటర్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఏ ధీమాతో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.? సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎందుకు అడుగుతున్నాడో అర్థం కావడంలేదని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో సేవ చేసిన నాయకుడికి ఆ పార్టీ వాళ్లు టికెట్ ఇవ్వరా.? అందులో కేసీఆర్, కేటీఆర్ పూర్తిగా నమ్మిన బంటు బొంతు రామ్మోహన్ టికెట్ ఇవ్వకుండా ఎలా ఉంటారు చెప్పండి. మరి కావాలని కాంగ్రెస్ పార్టీలో చేరారు అంటే మతల భేమిటో అర్థమవుతుందా.? కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సికింద్రాబాద్ పార్లమెంట్ టికెట్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇవ్వాలని ఇతర పార్టీ నాయకులకు ఇవ్వద్దని అధికారం ఉన్నప్పుడు ఆ పార్టీలో, అధికారం కోల్పోయాక మరో పార్టీలో చేరే ఊసరవెల్లి రాజకీయ నాయకులను నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ జెండా మోసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాంటి వారిని అధిష్టానం గుర్తించి సికింద్రాబాద్ పార్లమెంటు టిక్కెట్టును కేటాయించాలి కానీ కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడైన బొంతు రామ్మోహన్ కు సికింద్రాబాద్ టికెట్ ఇవ్వవద్దని కావాలనే బొంతు రామ్మోహన్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవాలన్న ఆశతో ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారేమో.? అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుసగుసలు పెడుతున్నారు.

# స్వామి సన్నిధిలోనే భట్టికి అవమానం

- సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే
- ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**నల్లగొండ ( ప్రశ్న న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భాగ్యమని.. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఆమె సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ లో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్తే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. అప్పుడు ఓపికపట్టామని.. ఇవాళ సాక్షాత్తు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా భట్టి విక్రమార్కను అవమానించారన్నారు. సీఎం వెంటనే భట్టి విక్రమార్క, కొండా సురేఖలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఇవాళ మహిళలకు 47శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్‌రెడ్డి అబద్దాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసీఆర్ జీవో ఇచ్చారని.. దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్దాలేనని.. యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. విద్యార్థులను మోసం చేయొద్దని.. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము అండగా ఉంటామని.. జై భీం.. జై బీసీ, జై పూలే నినాదంతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588